నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్ 1
శనివారం | 13 జనవరి 2024 | www.navatelangana.com

కలెక్టర్‌కు ఎంపీఓల సంఘం వీడ్కోలు

నవతెలంగాణ-అమీన్‌పూర్



సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న కలెక్టర్ శరత్‌ను జిల్లా ఎంపీఓల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎంపీఓల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజ్‌కుమార్ గౌడ్, మహేందర్‌రెడ్డి మాట్లాడారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి ఓపికగా సమా ధానం ఇవ్వడం, ప్రజా సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపారన్నారు. కలెక్టర్ తాను పనిచేసిన కాలంలో సంగారెడ్డి జిల్లాపై మంచి అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా చూశారన్నారు. ఉద్యోగులకు కలెక్టర్ శరత్ అందించిన సహకారం మరువలేనిదన్నారు. ఒక కుటుంబ సభ్యుడిలా ఉద్యోగులను ఆదరించారని గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓల సంఘం బాధ్యులు, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి

నవతెలంగాణ-సంగారెడ్డి



కల్లుగీత కార్మిక సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంత్రి దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డిలోని తన నివాసంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం సభ్యులు మంత్రికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నక్క నాగరాజు గౌడ్, రాష్ట్ర నాయకులు సురేందర్ గౌడ్, అందోల్ మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు శంకర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి



తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముద్రించిన క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వ్యవసాయ కార్మిక సంఘం పేరుతో క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమన్నారు. అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికులకు సేవా దృక్పథంతో సంఘం చేస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు బి.రామ్ చందర్, ప్రధాన కార్యదర్శి ఎం.నర్సిములు, రైతు సంఘం జిల్లా నాయకులు జయరాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మాణిక్,వ్యకాస జిల్లా నాయకులు సుజాత, నరసింహులు, దశరథ్, సంగన్న, రాజు, శేఖర్, రమేష్, కృష్ణ పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- వికలాంగులు చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్పీఆర్డీ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

నవతెలంగాణ-సంగారెడ్డి



వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని.. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ)- 2024 క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లో శుక్రవారం ఆమె ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం అనేక చట్టాలను అమలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు 5శాతం రిజర్వే షన్ అమలు చేస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకో వాలని సూచించారు. వికలాంగులను అవమానపరిచే విధంగా మాట్లాడడం 2016-వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం నేరమన్నారు. అంగవైకల్యం శరీరానికే తప్పా.. ప్రతిభకు కాదని అనేక మంది నిరూపించారన్నారు. వైకల్యం ఉన్నా.. పట్టుదలతో ముందుకు వెళ్లాలని సూచిం చారు. వైకల్యం కలిగిన పిల్లలు చదువుకునే విదంగా తల్లిదం డ్రులు ప్రోత్సాహించా లన్నారు. వికలాంగుల కోసం ఉన్న చట్టాలు, జీవోల గురించి ప్రతీఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు వినియోగించుకుని అన్ని రంఘాల్లో ముందుకు వెళ్లాలన్నారు. జిల్లాలో ఉన్న వికలాంగులకు అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు. 2024 నూతన సంవత్సరం ఎన్పీఆర్డి ముద్రించడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ నగేష్, సంగారెడ్డి ఆర్డీవో రవీందర్ రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర నాయకులు గొల్లపల్లి జయరాజు, ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి యం. అడివయ్య, సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గోపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షలు మాణిక్, ఎన్పీఆర్డీ జిల్లా ప్రచార కార్యదర్శి మన్నే పోచయ్య, జిల్లా ఉపా ధ్యక్షురాలు జయలక్ష్మి, సంగారెడ్డి డివిజన్ కార్యదర్శి వెంకయ్య, జిల్లా కమిటీ సభ్యులు రాంచంధర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ(సీఎస్ఆర్) కింద జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు నిధులు అందజేసి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి పరిశ్రమల ప్రతినిధులను కోరారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు సీఎస్ఆర్ నిధుల జిల్లా పర్యవేక్షణ కమిటీ సభ్యులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని పరిశ్రమల యాజమాన్యాలు కంపెనీ ఆక్ట్ మేరకు సామాజిక బాధ్యతగా జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులను అందించి సహకరించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో స్థానికంగా కంపెనీ ఉన్న ప్రాంతానికి, జిల్లాకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఆయా కంపెనీలకు గత ఐదు సంవత్సరాల్లో వచ్చిన ప్రాఫిట్ సీఎస్ఆర్ కింద జిల్లాలో వెచ్చించిన నిధులకు సంబంధించి వివరాలు అందించాలని తెలిపారు. పరిశ్రమలు తమ నెట్ ప్రాఫిట్‌లో రెండు శాతం సీఎస్ఆర్ కింద నిధులు ఇవ్వాల్సి ఉంటుందని, కంపెనీ వారీగా ఇప్పటివరకు ఎంత ఇచ్చారు.. ఇంకా ఎంత ఇవ్వాల్సి ఉందన్నది ప్రతి సంవత్సరం వారి వివరాల నివేదికను సిఎస్ఆర్ నోడల్ అధికారులు అందించాలని సూచించారు. పరిశ్రమలు ఉన్న ప్రాంతంలో ప్రజల అవసరాలను గుర్తించి ఆ మేరకు సౌకర్యాలను కల్పించేందుకు సహకరించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్ఓ నగేష్, పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి, ఆర్డిఓ, జిల్లాలోని వివిధ పరిశ్రమల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



మంత్రి చేతులమీదుగా చక్కెర పరిశ్రమకి భూమి పూజ

నవతెలంగాణ-రాయికోడ్

మండల పరిధిలోని మాటూరు గ్రామ శివారులో గోదావరి గంగా ఆగ్రో ప్రోడక్ట్ ప్రయివేటు లిమిటెడ్ చక్కర పరిశ్రమకి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అందోల్, జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా చెరకు పండిస్తారన్నారు. అయితే ఆ రైతులు ఇబ్బందులు పడకుండా చక్కెర కర్మాగారం ఏర్పాటు చేయడం ఆనందకరమన్నారు. ఇక్కడి రైతులు గతంలో నిజామాబాద్, మహారాష్ట్రకు చెరకును తరలించేవారని అన్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుతో ఇక్కడి రైతులకు ఇకపై అలాంటి కష్టాలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ బీబీ పాటిల్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, మాజీ ఎంపీ సురేష్ శెట్కార్, జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి, కర్మాగారం యజమాని సచిన్ గోయల్, ఎంపీపీ మమతా అశోక్, జెడ్పీటీసీ మల్లికార్జున పాటిల్, మాజీ జెడ్పీటీసీ అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింలు, మాటూరు సర్పంచ్ ప్రవీణ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తిలో వాటా అడిగిందని.. రెండో భార్యను హత్యచేయించిన భర్త

- ఆపై ఎలక్ట్రిక్ పొయ్యి పేలి మృతి చెందినట్టు నమ్మించే ప్రయత్నం..
- అనుమానంతో పోలీసులకు ఫిర్యాదు చేసిన మృతురాలి సోదరుడు
- దాంతో అసలు విషయం వెలుగులోకి

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్



ఆస్తిలో వాటా కావాలని అడిగినందుకు తన రెండో భార్యను హత్య చేయించాడో భర్త. వరసకు కొడుకు వరుసైన యువకుడిని దుబాయ్ పంపిస్తానని మాయమాటలతో నమ్మించి హత్య చేయించాడు. ఈ ఘటన నారాయణఖేడ్‌లో జరిగింది. ఖేడ్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సయ్యద్ అబ్దుల్ యూనుస్ ఐదేండ్ల క్రితం బోరబండకు చెందిన అంజుం బేగంను రెండో వివాహం చేసుకున్నాడు. ఆమెను ఓ అద్దె గదిలో ఉంచాడు.ఆమెకు ఓ పాప కూడా ఉన్నది.అయితే యూనుస్ ఆస్తిలో వాటా కావాలని, సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని గత ఆరు నెలలుగా అంజుం బేగం అడుగుతోంది. విసుగు చెందిన యూనుస్.. ఎలాగైనా అంజుం బేగంను హతమార్చాలను కున్నాడు. దాంతో సోదరుడి కుమారుడైన సయ్యద్ అయూబ్‌కు.. అంజుమ్ బేగంను చంపేస్తే దుబాయ్‌కి పంపిస్తానని.. పోలీస్ కేసు అయితే ఏమీ కాకుండా చూసుకుంటానని నమ్మించాడు. దాంతో హత్య చేసేందుకు అయూబ్ ఒప్పుకున్నాడు.

దారుణంగా కొట్టి హతం..

దాంతో ఈనెల 8న మధ్యాహ్నం రెండు గంటలకు అంజుం బేగం రూమ్ దగ్గరికి వెళ్లారు. అంజుం బేగం బెడ్ రూమ్‌లో ఉండగా లోపలికి వెళ్లిన అయూబ్.. అంజుబేగం కంటిపై, నుదుటిపె, ముఖం పై గట్టిగా పిడి గుద్దలు గుద్దాడు. కింద పడిపోయిన ఆమెను బెడ్ రూమ్ నుంచి కిచెన్‌లోకి లాక్కెళ్ళి తల వెనుక గట్టిగా కొట్టాడు. చనిపోయిందని నిర్ధారించుకొని ఆ విషయాన్ని యూనిస్‌కు ఫోన్ ద్వారా విషయం చెప్పాడు. అనంతరం ఎలక్ట్రిక్ పొయ్యి వంట చేస్తూ కరెంట్ షాక్‌తో అంజుం బేగం మృతి చెందినట్టు భర్త ఓ కథ అల్లాడు. కాగా ఆమె మృతిపై అనుమానం వచ్చి.. అంజుం బేగం సోదరుడు మహమ్మద్ పాషా, ఇతర కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో పోలీసుల విచారణలో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. దాంతో సయ్యద్ అయూబ్, సయ్యద్ అబ్దుల్ యూనిస్‌లను అరెస్టు చేసి నారాయణఖేడ్ కోర్టులో హాజరు పరిచి రిమైండ్‌కు తరలించారు.

మిషన్ భగీరథతో ఇంటింటికీ రక్షిత మంచినీరు

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



ప్రతీ ఇంటికి రక్షిత మంచి నీటిని అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని అమలు చేసిందని బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు, మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని 11 వార్డు బీరప్ప బస్తి కాలనీలో శుక్రవారం ఆయన పర్యటించి.. కాలనీలో జరుగుతున్న డ్రయినేజీ పనులు, మిషన్ భగీరథ పైప్‌లైన్ నిర్మాణ పనులను పరిశీలించారు. డ్రయినేజీ నిర్మాణాలకు నాణ్యమైన సిమెంట్, ఇసుకను వాడాలని సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... త్వరలోనే గడపగడపకి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీటిని అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ పథకంతో మున్సిపాల్టీలో తాగునీటి సమస్య తీరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్ టి.భాస్కర్, స్థానికులు, బాలయ్య, నాగరాజు, శైలేష్, కాలనీ వాసులు, మున్సిపల్ హెచ్‌యండబ్ల్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోహీర్

నవతెలంగాణ దినపత్రిక 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను తహసీల్దార్ శాంతకుమారి శుక్రవారం ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ.. సమాజ చైతన్యం కోసం నవతెలంగాణ దినపత్రిక పనిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ మన్‌సింగ్, తహసీల్ సిబ్బంది, నవతెలంగాణ కోహీర్ మండల రిపోర్టర్ నర్సింలు, ఏడీవీటీ ఇన్‌ఛార్జ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో యువజన దినోత్సవం

నవతెలంగాణ-జహీరాబాద్



యువజన దినోత్సవాన్ని పుర స్కరించుకుని పద్మశాలీ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక పద్మశాలీ కళ్యాణ మండపంలో శుక్రవారం రక్త దాన శిబిరం, వైద్య శిబిరాలను ఏర్పా టు చేశారు. ఈ శిబిరాన్ని సంఘం అధ్య క్షులు గడ్డం జనార్ధన్ ప్రారంభించి మాట్లాడుతూ.. యువతతోనే దేశంలో ఏదైనా సాధ్యమని.. కార్యక్రమానికి యువత ముందుండాలన్నారు.కార్యక్రమంలో యువజనసంఘం నాయకులు నర్సింలు, శ్రీకాంత్, ప్రభు, రాజుపాల్గొన్నారు.



పయనీర్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-సంగారెడ్డి



పయనీర్స్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వ హించారు. భోగి మంటలతో ప్రారంభించి.. పాలు పొంగించడం, చిన్నారులకు భోగి పండ్లు పోయడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. విద్యార్థులకు రంగవ ల్లులు వేయడం, పతంగులను ఎగువేయడం, పొంగలి తయారు చేయడం లాంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు రంగవల్లి పోటీలను పెట్టారు. పాఠశాల ప్రాంగణంలో ఉంచిన ఎడ్ల బండిపై ఎక్కి సందడి చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇమ్రానా, విద్యార్థులకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి, భావన, రవి, లోకేష్, విజయ్ కుమార్, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యారంగంలో ఆదివాసీల కంటే వెనకబడిన ముస్లిం మైనార్టీలు

- ఎంఐఎం జాతీయ అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ

నవతెలంగాణ-జహీరాబాద్



దేశంలో విద్యారంగంలో ఆదివాసీల కంటే ముస్లిం మైనార్టీలే వెనుకబడి ఉన్నారని ఎంఐఎం జాతీయ అధ్యక్షులు, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని ఫ్రెండ్స్ కళ్యాణ మండపంలో పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ మాడల్ పేపర్లను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. తన తండ్రి సుల్తాన్ చలావుద్దీన్ ఓవైసీ మైనార్టీల విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మోడల్ పేపర్ల పంపిణీని నిరంతరంగా కొనసాగించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉర్దూ మీడియం పాఠశాలలు, మదర్సలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పంపిణీ చేసేందుకు ఎనిమిది వేల మోడల్ పేపర్లను ముద్రించినట్టు చెప్పారు. వాటికి సుమారు రూ.24 లక్షల ఖర్చు చేశామన్నారు. దేశవ్యాప్తంగా తెలంగాణలో మైనార్టీలు విద్యారంగంలో పూర్తిగా వెనుకబడి ఉన్నారని ఇప్పటికే పలు నివేదికల్లో వెలడైందన్నారు. కానీ ప్రభుత్వాలు మైనార్టీల సంక్షేమానికి.. వారిని విద్యారంగంలో అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషి అనుకున్నంత స్థాయిలో జరగడంలేదన్నారు. విద్యారంగంలో అభివృద్ధి చెందితేనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారన్నారు. ఎక్కడా కూడా అధైర్యం చెందకుండా కష్ట పడి చదివితే ఏ రంగంలోనైనా రాణించవచ్చన్నారు. తెలంగాణలోని అసెంబ్లీలో నాలుగు శాతం మైనార్టీ ఉద్యోగస్తులు ఉన్నారని ప్రభుత్వంలో 14శాతం ఉన్నారని.. ఇది ఆర్థిక అసమానతలకు దారితీస్తుందన్నారు. పదో తరగతిలో ఉత్తీర్ణత సాధించిన అనంతరం విద్యార్థులకు కావాల్సిన సహకారాన్ని అందించేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. ఈ సదవకాశాన్ని వినియోగించుకుని మైనార్టీ విద్యార్థులు విద్యారంగంలో అభివృద్ధి చెందాలని.. అదే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మయూద్దీన్, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మహమ్మద్ అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ మహ మ్మద్ అజ్మత్, మాజీ కౌన్సిలర్లు నరేష్ తోపాటు పార్టీ కార్యకర్తలు విద్యావేత్తలు, మేధావులు, ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్



కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతంగా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాల స్వామి అధ్యక్షతన సిద్దిపేట జిల్లా కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశానికి ముఖ్య అతిదిగా హాజరై మాట్లాడారు. కేంద్రంలో రెండోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం మరింత దూకుడుగా ప్రజలపై భారలు వేసిందన్నారు. గ్యాస్ సబ్సిడీ ఎత్తేసి.. ధరలు పెంచి సామాన్యులపై భారం వేస్తోందన్నారు. అలాగే పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి సామాన్యుల నడ్డీ విరుస్తున్నదన్నారు. ప్రభు త్వం రంగ సంస్థలను కారుచౌకాగా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పుతున్నారన్నారు. నిరుద్యోగ సమస్య, దారిద్రం సమస్య పెరిగిందన్నారు. రాజ్యాంగ విలువలను ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేసే విధంగా బీజేపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. హిందుత్వం పేరుతో రాజకీయాలు చేస్తోంద న్నారు. ప్రభుత్వం అంటే అన్ని మతాలను సమామతంగా చూడాల్సింది పోయి కేవలం హిందుత్వ మతానికే వంత పాడమంటే రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేసినట్టే అన్నారు. అలాంటి విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు, రైతాంగం, ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రజాస్వామ్య విలువ రక్షణకై, హక్కుల సాధనకై ఉద్యమించాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, సందబోయిన ఎల్లయ్య, శెట్టిపల్లి సత్తిరెడ్డి,జి భాస్కర్,జిల్లా కమిటీ సభ్యులు కొంగర వెంకట్ మావో, ఆలేటి యాదగిరి, బద్దిపడగ కృష్ణారెడ్డి, చొప్పరి రవికుమార్, అమ్ముల బాల నర్సయ్య, అరుణ్ కుమార్, సింగిరెడ్డి నవీన తదితరులు పాల్గొన్నారు.

క్రీడలను ప్రోత్సహించడం హర్షణీయం



నవతెలంగాణ-జహీరాబాద్

లక్షల రూపాయలు వెచ్చించి క్రీడలను ప్రోత్సహించడం హర్షించదగ్గ విషయమని కెనరా బ్యాంక్ మేనేజర్ అరవింద్ అన్నారు. పట్టణ కేంద్రంలోని బాగారెడ్డి స్టేడియంలో ఖిజర్ యఫై గోల్డ్‌కప్ టోర్నీలో భాగంగా ఆరో రోజు రెండు మ్యాచులు చాలా హెూరాహెూరీగా సాగాయి. మొదటి మ్యాచులో ముఖ్య అతిధి కెనరా బ్యాంక్ మేనేజర్ అరవింద్ కుమార్ టాస్ వేసి ప్రారంభించారు. మూడో క్వార్టర్ ఫైనల్ పోటీలో కలిమ్ ఎలెవన్ జైనూర్ మరియు గ్రీన్ సిటీ అచ్చంపేట మధ్య పోటీ జరగ్గా.. 37 పరుగు తేడాతో గ్రీన్ సిటీ అచ్చంపేట విజయం సాధించి సెమి ఫైనల్లో ప్రవేశించింది. అంకుర్ చౌదరికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిధులు అబ్దుల్ సమి, అబ్దుల్ సమద్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందజేశారు. రెండో మ్యాచు నాల్గో క్వార్టర్ ఫైనల్‌లో జెబి శేకపూర్ సిసి, నేషనల్ సిసి జహీరాబాద్ మధ్య పోటీ జరగ్గా.. 55 పరుగుల తేడాతో జెబి శేకపూర్ సిసి జట్టు ఘన విజయం సాధించింది. ఆల్ రౌండర్‌గా రాణించిన ఆయుష్ జంవల్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ముఖ్య అతిధి షేక్ మహెబూబ్ మాహెబుబియా రెసిడెన్సీ అధినేత, సయ్యద్ మహెబూబ్ అలీ నవతెలంగాణ, బీఆర్ఎస్ నాయకులు మొహమ్మద్ అబ్దుల్ రావుఫ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నీ అధికార ప్రతినిధి రాములు నేత, టోర్నీ అధికార ప్రతినిధి సయ్యద్ మహెబూబ్ అలీ నవ తెలంగాణ, శ్రీనివాస్ నాయక్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వాసు నాయక్, సంజు రాథోడ్, తెలంగాణ వికలాంగ వేదిక అధ్యక్షుడు రాయికోటి నర్సింలు, ప్రముఖ వ్యాఖ్యాత అబ్దుల్లా సిద్దిఖీ, విజయ్ రాథోడ్, మాక్సుద్ అలీ, మహమ్మద్ అలీ, అదం యఫై, అబిద్ యఫై, అజ్మత్, పాషా, శెట్టి వెంకట్ ముదిరాజ్ పాల్గొన్నారు.

అంగన్వాడీలో ప్రమాదకరంగా విద్యుత్ మోటార్

నవతెలంగాణ-కొండాపూర్



మండల పరిధిలోని గంగారం అంగన్వాడీ సెంటర్-01 ఆవరణంలో గల సింగిల్ ఫేస్‌బోర్ పక్కన నీరు నిలిచి.. పక్కనే మోటార్‌కు సంబంధించిన కరెంటు మీటర్(స్టార్టర్) ఉండడంతో ప్రమాదకరంగా మారింది. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులు ఆ నీటి దగ్గరికి వెళ్తే ప్రమాదం జరిగే అవ కాశం లేకపోలేదు. ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోంయందని చిన్నారుల తల్లిదండ్రులు వాపో తున్నారు. ఎలాంటి ప్రమా దం జరగక ముందే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఉపాధి పేర మోసపోయిన కార్మికులకు విముక్తి



నవతెలంగాణ-జహీరాబాద్

ముంబైలో గృహ నిర్మాణ పనుల్లో చేర్చుకుంటామని మాయమాటలు చెప్పి.. ఓ నాలుగు కుటుంబాలను బలవంతంగా చెరకు తోటల్లో చేయిస్తున్నారు. ఈ విషయం తెలిసిన స్థానిక నాయకులు ఆ కార్మికులకు విముక్తి కల్పించి.. సొంత ఊరికి పంపించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నాసిక్ నుంచి మహారాష్ట్ర సంచార జాతికి చెందిన ఓ నాలుగు కుటుంబాల(ఒక బాబుతో కలిపి మొత్తం 8మంది)కు ముంబైలో ఇంటి నిర్మాణ పనులు ఉన్నాయని మహారాష్ట్రకు చెందిన విలాస్ అనే కాంట్రాక్టర్ మాయ మాటలు చెప్పాడు. వారిని తీసుకువచ్చి జహీరాబాద్‌కి దగ్గరలోని ఖాసింపూర్ గ్రామ పొలాల్లో గత 20 రోజులుగా బలవంతంగా చెరకు తోట పనులు చేయిస్తున్నారు. అయితే గత వారం రోజులుగా వారికి తిండిలేక పస్తులుంటూ దుర్భర పరిస్థితిని గడుపు తున్నారు. ఈ విషయం తెల్సుకున్న బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నవబాద్ జగన్నాథ్, సిద్ధప్ప, సుదర్శన్ రెడ్డి, శ్రీనివా స్ రెడ్డి తదితరులు ఆ కార్మికులకు పని నుంచి విముక్తి కల్పిం చారు. వారికి కడుపునిండా భోజనాలు పెట్టి.. బస్సు కిరాయిలు ఇచ్చి నాసిక్‌కు పంపించారు.

ఘనంగా గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ
- అనాధాశ్రమంలో పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ
- ఆటో డ్రైవర్లకు ఏకరూప దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సోదరుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలను అభిమానులు, పార్టీ కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో బీఆర్ఎస్ నాయకులు షకీల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం విక్రమ్ రెడ్డి పాల్గొని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. జీఎంఆర్ ఆటో యూనియన్ అధ్యక్షులు దస్తగిరి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం మధుసూదన్ రెడ్డి పై రూపొందించిన ఆడియో గీతాన్ని ఆవిష్కరించారు.బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని మహిమ మినిస్ట్రీస్ అనాధ ఆశ్రమంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు బట్టలు, దుప్పట్లు, విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గూడెం పల్లవి విక్రం రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, సోహైల్, రవికుమార్, జీఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై..

ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 16 వరకు క్యాంపెయిన్

జయప్రదం చేయండి : సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.మల్లికార్జున్

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 26 నుంచి ఫిబ్రవరి 16 వరకు జరిగే క్యాంపెయిన్‌ను జయప్రదం చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జే.మల్లికార్జున్ పిలుపునిచ్చారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో సీఐటీయూ జిల్లా కమిటీ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను అవలంభిస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తున్నదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా.. పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ తెచ్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు చేసిందన్నారు. అలాంటి బీజేపీ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఒకవైపు నిత్యవసర సరుకుల ధరలు, పెట్రోల్ డీజిల్ ధరలు పెంచి కనీస వేతనాలు ఇవ్వకుండా చట్టాలను కుదించిన మోడీ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలన్నారు. రైతాంగానికి మద్దతు ధర ఇవ్వకుండా రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తీసుకువస్తే.. విరోచితంగా పోరాటం చేసినా రైతుల హామీలు అమలు చేయకుండా మోసం చేసున్నదన్నారు. పేద ప్రజలను ఆదుకోకుండా ఉపాధి హామీ చట్టాన్ని నిర్వ ర్యం చేస్తున్నదన్నారు. అలాంటి బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాల్సిన అవకాశం వచ్చిందన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ కార్మిక కర్షక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరిగే క్యాంపెయిన్‌లో భాగంగా.. సంగారెడ్డి జిల్లాలో ప్రతీ కార్మిక కుటుంబాన్ని, రైతు కుటుంబాన్ని, ప్రజలను కలసి మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, కర్షక, ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి. మల్లేష్ కార్యదర్శి జి.సాయిలు. నాయకులు కే. రాజయ్య, పి.పాండురంగారెడ్డి, పి.బాగారెడ్డి, ఎం. యాదగిరి, ఎస్.మైపాల్, పి.మంగ, ప్రవీణ్, రాజిరెడ్డి, విద్యాసాగర్, వరలక్ష్మి, నాగేశ్వరరావు, బాబురావు కొండల్ రెడ్డి జయరాం వంశీ శ్రీధర్‌రావు, సత్తిబాబు పాల్గొన్నారు.

బళ్లు ఇక లేదు..

12 ఏండ్లుగా విశ్వాసంగా ఉన్న శునకం మృత్యువాత

అంత్యక్రియలు నిర్వహించిన కాలనీవాసులు

నవతెలంగాణ-మెదక్





విశ్వాసానికి మారుపేరుగా నిలిచి ప్రజలతో మమేకమైన శునకం (బళ్లు) శుక్రవారం ఆకస్మిక మృత్యువాత పడింది. దాంతో కాలనీవాసులు అంత్యక్రియలు నిర్వహించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ పట్టణం జంబికుంట వీధిలోని ఎన్జివై కాలనీలో నివాసముంటున్న తోడంగుల మాణిక్యం.. తన ఇంటి పెంపుడు కుక్కకు బళ్లు అని పేరు పెట్టారు. గత 12 ఏండ్లుగా బళ్లు కాలనీవాసులతో విశ్వాసంగా ఉండేది. దాంతో ఆ కాలనీవాసులంతా ధైర్యంగా ఉండేవారు. అంతటి ఆప్యాయతను పొందిన బళ్లు ఆకస్మిక మరణం పట్ల కాలనీవాసులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కాలనీ వాసులు అందరూ కలిసి శునకం బళ్లు అంత్యక్రియలను నిర్వహించి నివాళ్లు అర్పించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శనివారం | 13 జనవరి 2024 | www.navatelangana.com

ఆత్మకూరులో వివేకానంద విగ్రహ ప్రతిష్ఠాపన



నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని ఆత్మకూరు గ్రామంలో స్వామి వివేకానందుడి విగ్రహాన్ని ఆయన జయంతి సందర్భంగా శుక్రవారం ప్రతిష్ఠాపన చేశారు. విగ్రహం కోసం పట్నం మాణిక్యం ఫౌండేషన్‌ను ఆశ్రయించగా.. పట్నం రవితేజ వెంటనే స్పందించి విగ్రహాన్ని అందజేశారు. కాగా విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, పట్నం మాణిక్యంను ఆహ్వానించి.. ఘనంగా స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రమేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్, ఆంజనేయులు మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శివరాజ్ పార్టీ, సత్యనారాయణ ఎంపీటీసీ, ఇందూరి గంగన్న సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను జిల్లా పద్మశాలి సంఘం తరపున ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం ముఖ్య సలహాదారు గొంట్యాల పండరి, ప్రధాన కార్యదర్శి కొప్పెరి వెంకట హరిహర కిషన్, ఉపాధ్యక్షులు నక్క రాఘవులు, యాగ్ని మురళి, కోశాధికారి పోల పుండరీకం, సహ కార్యదర్శులు కలివేముల పెంటయ్య,బైరి భాస్కర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సోమ రమేష్, పాలడుగు రాము, సోలాపురం లక్ష్మణ్, వడ్డేపల్లి సుదర్శన్, కోల్కారి నాగేశ్వర్, ప్రేమ్ కుమార్, విజయ్ కుమార్ జిల్లాలోని పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.


ఆల్ ఇండియా ముస్లిం మతపెద్దలకు సన్మానం



నవతెలంగాణ-జహీరాబాద్

హైద్రాబాద్ నుంచి ఉద్గిర్ వెళ్తున్న అల్ ఇండియా ముస్లిం మతపెద్ద నాయబ్ సదర్ జమాతే, ఉల్మాయ్ హింద్ హజ్రత్ మౌలానా, సయ్యద్ అసద్ మదని రంజోల్ వద్ద ఉన్న మదర్సాను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, టీఎస్ ఐడీసీ మాజీ చైర్మెన్ మహ్మద్ తన్వీర్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. శాలువా కప్పి సత్కరించారు. అనంతరం పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, బాసి ప్రాంతాలకు చెందిన ముస్లిం మైనార్టీ మత పెద్దలు పాల్గొన్నారు.

గణపురం ఆయకట్టకు సింగూరు నీటి విడుదల



నవతెలంగాణ-పుల్కల్

రబి సీజన్‌లో రైతులు సాగు చేస్తున్న వరిపంట కోసం గణపురం ఆయకట్టుకు సింగూరు ప్రాజెక్ట్ దిగువ భాగంలో ఉన్న విద్యుత్ ఉపకేంద్రం ద్వారా 2667 క్యూసెక్కుల నీటిని శుక్రవారం దిగువకు వదిలినట్టు ఇరిగేషన్ శాఖ ఏఈ మహిపాల్ తెలిపారు. ఈ నీరు గణపురం ఆయకట్టు కింద సాగు చేస్తున్న రైతులకు ఎంతో దోహదపడుతుందన్నారు. రైతులు నీటిని వృధా చేయకుండా.. పంట పొలాలకు వాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, జెన్కో శాఖ అధికారులు పాల్గొన్నారు.

స్వయం సహాయక బృందాలకు రూ.19 లక్షల రుణాలు మంజూరు



నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలంలోని కానుకుంట తదితర గ్రామాల స్వయం సహాయక సంఘాలకు రూ.19లక్షల రుణాలు మంజూరయ్యాయి. శుక్రవారం ఎస్‌హెచ్‌జి లాగిన్ డే పురస్కరించుకొని డీఆర్డీఏ అధికారి శ్రీనివాస్ రావు, ఎస్బీఐ మేనేజర్ శ్రీదేవి, ఎంపీడీవో చంద్రశేఖర్, చేతుల మీదుగా మహిళా సంఘాలకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. తీసుకున్న రుణాలను సకాలంలో బ్యాంకుకు చెల్లించాలన్నారు. పీఎంఎస్‌బీవై అండ్ పిఎంజెబివై ఇన్సూరెన్సు పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మేనేజర్ శ్రీదేవి మాట్లాడుతూ.. మండలంలోని అన్ని గ్రామాల స్వయం సహాయక మహిళలు రుణాలు సక్రమంగా ఇసున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఏపిఎం శివకుమార్, బాలచంద్ర, వరలక్ష్మి సీసీ, బుచ్చమ్మ, స్వప్న, మహేశ్వరి వీవోఏల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టును కులం పేరుతో దూషించిన సర్పంచ్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జర్నలిస్టును కులం పేరుతో దూషిస్తూ.. దాడికి పాల్పడిన తుర్కల ఖానాపూర్ గ్రామ సర్పంచ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేవీపీఎస్ కార్యాలయంలో శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. హత్నూర మండలంలోని తుర్కల ఖానాపూర్ శివారులో వార్త సేకరణకు వెళ్లిన విలేకరులను గ్రామ సర్పంచ్ చంద్రాగౌడ్ ఇష్టానుసారంగా దూషించడమే కాకుండా దాడికి కూడా పాల్పడ్డారన్నారు. విలేకరుల వద్ద ఉన్న బైక్‌లు, సెల్‌ఫోన్‌లను దౌర్జన్యంగా లాక్కొని దళిత విలేకరులను కులం పేరుతో దూషించాడన్నారు. దీన్ని కేవీపీఎస్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. సర్పంచ్ చంద్రగౌడ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని.. బాధిత విలేకరులకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, జిల్లా కమిటీ సభ్యులు దాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ముగ్గుల పోటీలు..



నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్నారం గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేశారు. అంతేకాకుండా పతంగులు ఎగురవేస్తూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు సభ్యులు దర్గా శ్రీనివాస్, దర్గా వీరేష్ హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శాంత ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఓటరు జాబితా సవరణకు సహకరించాలి

- అన్ని రాజకీయ పార్టీలు బీఎల్‌ఏలను ఏర్పాటు చేసుకోవాలి
- ఈనెల 20, 21న స్పెషల్ క్యాంపెయిన్ డేస్
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా జరిగేలా పొలిటికల్ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి కోరారు. కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమం పై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఈనెల 6న ఓటర్ డ్రాఫ్ట్ జాబితా ప్రచురితమైందని, క్లైమ్స్.. అభ్యంతరాలకు ఈనెల22 వరకు అవకాశముందన్నారు. డూప్లికేట్, చనిపోయిన వారి పేర్లు తొలగించాలని, అర్హులను ఓటరు జాబితాలో నమోదు చేయించాలని, అదేవిధంగా షిఫ్ట్ అయిన వారు మార్పులు, చేర్పులకు ఫారం 8 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలని, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. 2 కిలోమీటర్ల పరిధి దాటిన పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, వాటిని మార్చాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇప్పటికే ఆయా పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. నియోజకవర్గం వారీగా ప్రతివారం పొలిటికల్ పార్టీల మీటింగ్‌లు నిర్వహించి అన్ని విషయాలను తెలియజేస్తున్నామన్నారు. ఈనెల 20, 21 తేదీల్లో అన్ని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌గా నిర్వహించడం జరుగుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలలో ఓటరు జాబితాతో బిఎల్వోలు అందుబాటులో ఉంటారన్నారు. కొత్త ఓటర్లు నమోదు చేసుకోవచ్చన్నారు.18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా, స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డీఆర్‌ఓ నగేష్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు కావాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజాస్వామ్యం బలోపేతం కావాలంటే ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని, ఓటు వేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ పరిశ్రమల ప్రతినిధులు, కళాశాలల ప్రిన్సిపల్స్‌తో ఓటర్ నమోదు, స్వీప్ కార్యక్రమాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కొత్తగా అర్హత గల వారిని ఓటరుగా నమోదు చేయించాలని, షిఫ్టింగ్ అయినవారిని ఫారం 8 ద్వారా దరఖాస్తు చేయించాలన్నారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో ఈనెల 22 వరకు కొత్త ఓటర్ నమోదు, మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. అర్హులు తుది ఓటరు జాబితాలో వచ్చే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు. అన్ని విద్యాసంస్థలలో పెద్ద ఎత్తున స్వీప్ కార్యక్రమం చేయాలని,విద్యార్థులు అందరూ భాగస్వాములు అయ్యేలా చూడాలన్నారు. ఓటు హక్కు, ఓటు వినియోగంపై ప్రతీ ఒక్కరిని చైతన్య పరచాలన్నారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికులు ఉద్యోగులు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని, అన్ని పరిశ్రమలలో ఓటర్ అవేర్నెస్ ఫోరమ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పరిశ్రమలో ఎన్నికలకు సంబంధించి అవగాహన ఉన్న ఉద్యోగిని నోడల్ అధికారిగా ఏర్పాటు చేసి ఉద్యోగులు, కార్మికులకు ఓటరు నమోదు, ఓటు హక్కు వినియోగం పై అవగాహన కల్పించాలన్నారు. అన్ని కళాశాలలు, విద్యా సంస్థల్లో ఎలక్ట్రోరల్ లిట్రసి క్లబ్‌ను ఏర్పాటు చేసి, స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అర్హులైన విద్యార్థులందరూ వందశాతం ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఓటు వేస్తున్నారా లేదా అన్నది చూడాలన్నారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఓటు మన హక్కు అన్న స్టికర్ని కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, స్వీప్ నోడల్ అధికారి అఖిలేష్ రెడ్డి, పరిశ్రమల శాఖ జీఎం ప్రశాంత్, డిఆర్‌ఓ నగేష్, ప్రభుత్వ, ప్రయివేటు కళాశాలల ప్రిన్సిపల్స్, వివిధ పరిశ్రమల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గణతంత్ర దినోత్సవ వేడుకలను పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించుటకు ఆయా ఏర్పాట్లను సంబంధిత అధికారులు బాధ్యతగా చేయాలన్నారు. గ్రౌండ్‌ను, డయాస్‌ను సిద్ధం చేయాలని, వేడుకల సందర్భంగా ప్రజా ప్రతినిధులకు, జిల్లా అధికారులకు, స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజలకు సీటింగ్ అరేంజ్‌మెంట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారికి ఆదేశించారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ పారిశుద్ధ్య నిర్వహణ, వేడుకలకు వచ్చే ప్రజలకు, విద్యార్థులకు త్రాగు నీరు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశించారు. మెడికల్ క్యాంపును ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, జనరేటర్‌ను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని డీఈఓకు సూచించారు. అందరి సమన్వయంతో గణతంత్ర వేడుకలను విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ నగేష్, జిల్లా అధికారులు, ఆర్డీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అత్యున్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

విద్యార్థులు అత్యున్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని శ్రీ అక్షయ యూత్ ఫెస్ట్ ఉత్సవాల్లో జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ విద్యార్థులకు సూచించారు. శ్రీ అక్షయ జూనియర్ కాలేజ్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 'జాతీయ యువజన దినోత్సవం'ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఎస్పీ రూపేష్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఎల్లప్పుడూ అత్యున్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని.. వాటిని సాధించడానికి కఠోర శ్రమతో కృషి చేయాలన్నారు. కృషిలో ఎలాంటి లోపం ఉండొద్దని తద్వారా ఎంచుకున్న లక్ష్యాలను సాధించవచ్చు అన్నారు. విద్యార్థులతో ఇష్టాగోష్టి నిర్వహించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ప్రతి ఒక్కరూ ఏదైనా సాధించాలని అనుకుంటే తనకు తానే జవాబుదారీగా ఉండాలన్నారు. లక్ష్యసాధన తప్పా.. ఏ కారణం చూపొద్దని విద్యార్థులకు సూచించారు. లక్ష సాధనలో ఎంతటి అవంతరాలు ఎదురైన అధిగమించేటట్లు తయారు కావాలన్నారు. అలాగే తన అనుభవాలను విద్యార్థులతో పంచుకున్నారు. కాగా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేపట్టిన సంస్కృతీ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అనంతరం అక్షయ ఫెస్ట్‌లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వీరప్ప, ప్రిన్సిపాల్ శ్రీశైలం డైరెక్టర్లు రాజుగౌడ్, సుధాకర్ జోషి, అధ్యాపకులు పాల్గొన్నారు.

గీతంలో జాతీయ యువజన దినోత్సవం



నవతెలంగాణ-పటాన్‌చెరు

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ శుక్రవారం 'జాతీయ యువజన దినోత్సవాన్ని' జరిపారు. జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్), విద్యార్థి విభాగం చొరవైలితో పాటు స్టూడెంట్ లెఫ్ట్ కలిసి దీనిని నిర్వహించారు. స్వామి వివేకానంద ఆలోచనలు, తత్వశాస్త్రంతో యువతను ప్రేరేపించడం, యువతకు మార్గనిర్దేశక శక్తిగా పనిచేయడం, దేశాభివృద్ధికి వారి ప్రయత్నాలను ప్రోత్సహించడం ఈ వేడుక లక్ష్యం. ఈ సందర్భంగా గీతం ప్రాంగణంలోని గాంధీ విగ్రహం వద్ద జాతీయ భావనను పునరావిష్కరిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, గణిత విభాగాధిపతి ప్రొఫెసర్ మోతహర్ రెజా, ఎన్ఎస్ఎస్-ఎన్సీసీ సమన్వయకర్తలు డాక్టర్ పీసీ నాగేంద్రకుమార్, అజయ్‌లతో పాటు స్టూడెంట్ లైఫ్ అధికారి జియో సిరిల్ పాడిపర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

జాతి నిర్మాతలను రూపొందించడంపై కార్యశాల..

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం,హైదరాబాద్ లోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'రేపటి జాతి నిర్మాతలను మలచడం: సివిల్ ఇంజనీరింగ్ కరికులమ్'శుక్రవారం ఒకరోజు కార్యశాలను నిర్వహించారు. ప్రస్తుత మార్కెట్ అవసరాలు, భవిష్యత్తు ధోరణులకు అనుగుణంగా పాఠ్యాంశాలను రూపొందించడం, సివిల్ ఇంజనీరింగ్ లో నైపుణ్యం - ఆధారిత విద్యను అందించడం లక్ష్యంగా దీనిని ఏర్పాటు చేశారు. గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి మార్గదర్శనంలో, ప్రఖ్యాత పరిశోధన- విద్యా సంస్థల నిపుణులు ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఎన్ఐటీ సూరత్ కల్ కు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ కట్టా వెంకటరమణ, ఐఐటీ ధార్వాడ్ సివిల్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ విజిటింగ్ ప్రొఫెసర్ కేవీ జయకుమార్, ఎన్ఐటీ సూరత్ కల్ పూర్వ ఆచార్యుడు డాక్టర్ ఎ.యు.రవిశంకర్ తదితర నిపుణులు తమ మార్గదర్శనాన్ని అందించారు. పరస్పర చర్చలు, ఆలోచనల మార్పిడికి, సివిల్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లో వినూత్న విధానాల అన్వేషణకు వేదికగా ఈ కార్యశాల ఉపయోగపడింది. విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మాత్రమే కాకుండా పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేసే పాఠ్యాంశాలను రూపొందించడంలో నిపుణులంతా చురుకుగా పాల్గొన్నారు. అలాగే యూపీఎస్సీ, గేట్, ఐఈఎస్ వంటి జాతీయ పోటీ పరీక్షలను ఛేదించేలా విద్యార్థులను సన్నద్ధులను చేసేలా ఆయా పాఠ్యాంశాలను రూపొందించాలని వారు సూచించారు. గీతం హైదరాబాద్, విశాఖ పట్నం, బెంగళూరు ప్రాంగణాలకు చెందిన సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు డాక్టర్ చేపూరి అఖిలేష్, డాక్టర్ డి.ముకుందరావు, డాక్టర్ శుభ అవినాష్ ఈ కార్యశాలలో పాల్గొని, ప్రతిపాదిత పాఠ్యాంశాలను మెరుగు పరచడానికి వారి అభిప్రాయాలు, సూచనలను అందించారు.

మాట ఇచ్చిన 12గంటల్లోనే బోర్ వేయించిన ఎల్లారెడ్డి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ పట్టణంలోని సాయినగర్ కాలనీలో బోర్ వేయిస్తానని పైడి ఎల్లారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చైర్మెన్, శాస్త్రవేత్త ఎల్లారెడ్డి కాలనీవాసులకు మాట ఇచ్చారు. ఈ నేపథ్యంలో గురువారం బోర్ కోసం భూమి పూజ చేశారు. అదేరోజు రాత్రి బోర్‌ను వేయించారు. కాగా సాయి రెడ్డి విట్టల్‌రెడ్డి బోరు బండి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రారంభింపజేశారు. నీరు కూడా పుష్కలంగా పడింది. కాగా బోరు వేస్తానని మాట ఇచ్చి 12 గంటల్లోనే మాట నిలబెట్టుకున్న ఎల్లారెడ్డికి స్థానికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ట్రస్ట్ ఇంచార్జి, సాయి నగర్‌కు చెందిన విద్యావేత్త కృష్ణ రెడ్డికి అభినందనలు తెలిపారు.

ఘనంగా వివేకానందా జయంతి వేడుకలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

స్వామి వివేకానంద ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపల్ కార్యాలయం ఎదుట స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్ని కష్టాలు వచ్చినా.. లక్ష్యం కోసం పని చేయాలని వివేకానందా చెప్పిన సూక్తులు నేటికీ స్ఫూర్తిదాయకమన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ (తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్) ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ.. లక్ష్య సాధనలో ఎన్ని అవరోధాలు వచ్చినా ఛేదిస్తూ ముందుకు వెళ్లాలని చెప్పిన వివేకానందా సూక్తులు ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాత్ జాదవ్ మాట్లాడుతూ.. నేటి యువత విద్వేషాలు విడి వివేకంతో మెలగాలని, దురలవాట్లకు దూరంగా ఉండి దేశ భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మడుపతి నరేష్, నారాయణఖేడ్ డివిజన్ ప్రధాన బాధ్యులు హరిసింగ్, విట్టల్, అంజయ్య, రాములు, శ్రీరామ్ నాయక్, రాములు, వాసు నాయక్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఖేడ్ ప్రభుత్వాసుపత్రిలో వివేకానందా జయంతి సందర్భంగా ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.


పటాన్‌చెరు : భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడని పటాన్‌చెరు మాజీ జడ్పిటిసి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడీల శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండలంలోని చిట్కుల్ గ్రామంలో శుక్రవారం స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని వివేకానంద యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ జాగృతికి విశిష్ట కృషి చేసిన మహనీయుడు యోగి వివేకానంద ,తన ఉపన్యాసాల ద్వారా భారత యోగ, వేదాంత శాస్త్రాలను ఖండాంతరాలు దాటించిన వ్యక్తి అని, అమెరికాలోని చికాగో, ఇంగ్లాండ్ లో ఆనాడు చేసిన ఆయన ప్రసంగాలు ఇప్పటికీ భారత సమాజం గొప్పగా చెప్పుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద యూత్ సభ్యులు నవీన్ రెడ్డి,మధుకర్ రెడ్డి,సాయి తేజ, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపిటిసి నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు సుంకరి రవీందర్, తలారీ ఆంజనేయులు,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

రామచంద్రాపురం : రామచంద్రాపురంలోని భారతీనగర్, ఆర్సీపురం డివిజన్లో వివేకానంద 161వ జయంతిని శుక్రవారం ఘనంగా జరిపారు. భారతినగర్ డివిజన్లోని స్వామి వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కార్పొరేటర్లు సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్పనగేష్ లు మరియు డిప్యూటీ కమిషనర్ సురేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వామి వివేకానంద అతి చిన్న వయస్సులోనే భారతదేశ ప్రతిష్టను ప్రపంచ దేశాలలో చాటి చెప్పారన్నారు.స్వామి వివేకానంద చూపిన బాటలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి, ఎస్సై శశికాంత్, బీజేపీ నాయకురాలు గోదావరి అంజిరెడ్డి, ఆర్ఎస్ఎస్ సంఘ నగర కార్యవాహ హరి శంకర్ పాల్గొన్నారు. అనంతరం భారతినగర్ కమాన్ ఎదురుగా వివేకానంద విగ్రహ ఏర్పాటుకు సహకరించాలని స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు కార్పొరేటర్ సింధు మరియు కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

సంగారెడ్డి : భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద జయంతి సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్స్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక ఐబి వద్ద శుక్రవారం వివేకానందా విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రాహుల్ మాట్లాడుతూ.. భారతదేశ జాగృతికి విశిష్ట కృషి చేసిన మహనీయుడు యోగి వివేకానంద అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌ఎఫ్ నాయకులు చంద్రశేఖర్, యూత్ సభ్యులు అఖిల్, రఘు, హరి, ప్రణయ్, శేఖర్ పాల్గొన్నారు.

ఫోరం ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని స్వామి వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ.. భారతీయ సంస్కృతి ఆధ్యాత్మిక విలువలను ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు స్వామి వివేకానంద అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఉపాధ్యక్షుడు సజ్జాద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదీపురామ్ మహేష్ కుమార్, సహ కార్యదర్శి గడ్డం పాండు రంగం, కార్యవర్గ సభ్యులు సాయి వరాల, సిఎహ్. రాము తదితరులు పాల్గొన్నారు.





జోగిపేట : అందోల్ గ్రామంలోని స్వామి వివేకానంద విగ్రహానికి జోగిపేట ఎస్సై అరుణ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ ఔన్నత్యాన్ని దశదిశలా చాటిచెప్పిన మహోన్నత మూర్తి, యువతకు ఆదర్శవంతుడు, స్వామి వివేకానంద అన్నారు. ఆయన జయంతి సందర్భంగా ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో..

జోగుపేట స్ఫూర్తి అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జోగినాథ్, వెంకటేశం, రామకృష్ణారెడ్డి, రామానుజన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

రాయికోడ్ : మండల కేంద్రమైన రాయికోడ్‌తోపాటు నాగ్వార్ చౌరస్తాలోని శ్రీ వివేకానంద హై స్కూల్లో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ విటల్ మాట్లాడుతూ.. స్వామి వివేకానంద యుక్త వయసులో దేశానికి చేసిన సేవలు గొప్పవన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

















నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శనివారం | 13 జనవరి 2024 | www.navatelangana.com

నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అయ్యేది ఎవరో

29న నర్సాపూర్ మున్సిపల్ రెగ్యులర్ చైర్మన్ ఎన్నిక పోటీలో కౌన్సిలర్ అశోక్ గౌడ్, ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్ నహీముద్దీన్

శిబిరానికి సిద్ధమవుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ మున్సిపల్ రెగ్యులర్ చైర్మన్‌ను ఎన్నుకునేందుకు ఈనెల 29న ఎన్నిక ఉంటుందని ఇందుకోసం ఎన్నికల కమిషన్ నుంచి షెడ్యూల్ విడుదలైనట్లు సమాచారం. నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో 15 వార్డులు ఉండగా ఇందులో 11 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్‌లు గెలుపొందడంతో మున్సిపల్ చైర్మన్‌గా మురళీధర్ యాదవ్ ఎన్నికైన విషయం తెలిసిందే. అయితే గత రెండు సంవత్సరాల క్రితం మురళీధర్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లను తీసుకొని బీజేపీలో చేరిన విషయం తెలిసిందే. అయితే ఈ మధ్యకాలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన 9 మంది కౌన్సిలర్లు మురళీధర్ యాదవ్‌పై అవిశ్వాస తీర్మానం పెడుతూ తీర్మానం కాపీని అదనపు కలెక్టర్ రమేష్ కు అందజేశారు. దీంతో మురళీధర్ యాదవ్ అవిశ్వాసం పెట్టకముందే స్వచ్ఛందంగా చైర్మన్ పదవికి రాజీనామా చేస్తూ రాజీనామా లేఖను మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్ ద్వారా జిల్లా కలెక్టర్ రాజర్షి షాకు పంపారు. అయితే మురళీధర్ యాదవ్ రాజీనామాను జిల్లా కలెక్టర్ ఆమోదించి వైస్ చైర్మన్ నహీముద్దీన్‌ను ఈనెల 7న ఇన్చార్జి చైర్మన్‌గా నియమిస్తూ బాధ్యతలు అప్పగించారు. అయితే నర్సాపూర్ రెగ్యులర్ మున్సిపాల్ చైర్మన్‌ను ఎన్నుకునేందుకు అధికారులు ఈ నెల 29న ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు 9 మంది ఉండగా ఎమ్మెల్యే ఓటుతో పాటు ఎమ్మెల్సీ ఓటు చైర్మన్‌ను ఎన్నుకునేందుకు చెల్లుబాటు అవుతుంది. దీంతో బీఆర్ఎస్ పార్టీకి 11 మంది బలం ఉండగా బీజేపీకి మాత్రం 6 మంది కౌన్సిలర్లు ఉన్నారు. అయితే నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ పదవి బీసీ జనరల్ రిజర్వు అయినందున బీఆర్ఎస్ పార్టీ నుంచి బీసీ వర్గానికి చెందిన కౌన్సిలర్ అశోక్ గౌడ్, ప్రస్తుతం ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్న నహీముద్దీన్‌లు పోటీలో ఉన్నారని, వీరిద్దరిలో ఎవరో ఒకరు రెగ్యులర్ చైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉందని పలువురు చర్చించుకుంటున్నారు. అయితే బీఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లను శిబిరానికి పంపించేలా ఏర్పాటు చేయాలని మాజీ మంత్రి హరీష్ రావు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డికి సూచించినట్లు సమాచారం.

వివేకానంద స్ఫూర్తితో పనిచేయాలి

డాక్టర్ రాజు గౌడ్



నవతెలంగాణ-సంగారెడ్డి

స్వామి వివేకానంద జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రముఖ డాక్టర్ రాజు గౌడ్ అన్నారు. వివేకానంద స్వామి 161వ జయంతి సందర్భంగా శుక్రవారం ఐబీ దగ్గర ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు గౌడ్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం ఎంతో ఆదర్శప్రాయమన్నారు. ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందడుగు వేయాలని సూచించారు. ధర్మ రక్షణ కోసం ఆయన ఎంతో పాటు పడ్డారని పేర్కొన్నారు. నేటి యువత చెడు అలవాట్లతో దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకానంద స్వామి జీవితమంతా మానవాళి కోసం వెచ్చించారన్నారు.

రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ అధ్యక్షునిగా కర్ణం గణేష్



నవతెలంగాణ-చేగుంట

హైదరాబాద్ కాచిగూడ జీ.హెచ్.యం.సి గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన రాష్ట్ర రగ్బీ అసోసియేషన్ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షునిగా మెదక్ జిల్లా చేగుంట పట్టణానికి చెందిన కర్ణం గణేష్ రవికుమార్‌ను 16 జిల్లాల ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక బైలాస్ ప్రకారం నాలుగు సంవత్సరాలు కొనసాగుతుందని, ఈ ఎన్నికలలో రిజిస్టర్ అయిన 25 జిల్లాలకుగాను 16 జిల్లాల ప్రతినిధులు పాల్గొనగా అందరి ఏకాభిప్రాయం ప్రకారం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గణేష్ రవికుమార్ మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా రగ్బీ ఆట కోసం విశేష కృషి చేసినందుకుగాను అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారన్నారు. అలాగే రాష్ట్ర క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించే దిశగా కృషి చేస్తానన్నారు. రాష్ట్ర క్రీడాకారులను ఆసియా, ఆఫ్రో ఏషియన్, ఒలింపిక్ క్రీడల్లో పాల్గొని పతకాలు సాధించే దిశగా కృషి చేస్తానన్నారు. అందుకు అవసరమైన వసతుల ఏర్పాటుకు పాటుపడతానన్నారు. తన విజయానికి వెన్నంటి ఉండి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా, యువజన అధికారి నాగరాజు, పి.ఈ.టిల సంఘం అధ్యక్షుడు పెద్ద నాగరాజు, యోగ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భుజగేందర్ రెడ్డి, సేపక్ తక్ర ప్రధాన కార్యదర్శి సురేష్, అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి మధు, జూడో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, హ్యాండ్బాల్ ప్రధాన కార్యదర్శి మహిపాల్, కబడ్డీ ప్రధాన కార్యదర్శి రమేష్, సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి యాదగిరి, మల్లీశ్వరి, రితీశ్, మహేష్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఓటు భావితరాలకు బంగారు బాట కావాలి



నవ తెలంగాణ-టేక్మాల్

ఓటు భావితరాలకు బంగారు బాట కావాలని, అందుకే ఓటర్లు అందరూ ఓటుపై అవగాహన కల్పించుకోవాలని తహసీల్దార్ కృష్ణ సూచించారు. ఓటుపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఓటరు జాబితాను ప్రచురింపజేసి తప్పు ఒప్పులను సరి చేసుకునేందుకు అవకాశం కల్పించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఈ నెల 22 వరకు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ చింతా స్వప్న రవి, గ్రామ సర్పంచ్ సుప్రజా భాస్కర్, ఆర్ఐ సాయి శ్రీకాంత్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప, కో ఆప్షన్ సభ్యులు షేక్ మహజర్, ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్ వైజర్ శైలజా, గ్రామ పంచాయతీ ఈవో కమలాబాయి, నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షుడు నాయికోటి భాస్కర్, బియల్వోలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఇంటర్మీడియట్ జీవితంలో ఎంతో కీలకమైన దశ అన్నారు. ఇంటర్లో విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నా యి. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గ్రేసీ బాయ్, సర్పంచ్ అలుగుల సత్యనారాయణ, ఎంపీటీసీ వీణ సుభాష్ గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ అవినీష్ రెడ్డి, లెక్చరర్లు అనంతరాజు శర్మ, మల్లేష్, రాజు, అభిలాష్, ప్రభాకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన మున్సిపల్ చైర్మన్



నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మున్సిపల్ ఇన్చార్జి చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన నహీముద్దీన్ శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని మాజీ మంత్రి హరీష్ రావు నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మున్సిపల్ ఇన్చార్జి చైర్మన్ నహీముద్దీన్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ కౌన్సిలర్లు అశోక్ గౌడ్, రామచందర్, బీఆర్ఎస్ నాయకులు పంబల బిక్షపతి, ఆంజనేయులు గౌడ్, కుమ్మరి నాగేష్ తదితరులు ఉన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్‌లలో రాష్ట్ర స్థాయి అవార్డు గ్రహీత విగ్నేష్



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని నాగసాన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న చాకలి విగ్నేష్ ఇంటింటా ఇన్నోవేటర్‌లలో రాష్ట్ర స్థాయిలో అవార్డుకు ఎంపికయ్యారు. పాఠశాలలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ (భౌతిక శాస్త్రం, ఉపాధ్యాయులు) బీడే అశోకుమార్ కృషితో విగ్నేష్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వికలాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేకమైన చొక్కావివరణ, సాధారణంగా పక్షవాతం వచ్చిన వృద్ధులకు లేదా ఆక్సిడెంటల్‌గా చేతులు విరిగిన వారికి చొక్కా వేయడం, తీయడం చాలా కష్టం. ఇటీవల తమ ఇంట్లో తమ్ముడికి చెయ్యి విరిగినప్పుడు మా అమ్మ ఎంతో ఇబ్బంది పడేదని, అది చూసిన తాను ఇలా ప్రత్యేకమైన షర్ట్ తయారు చేశానన్నారు. ఈ షర్ట్‌కి వన్ సైడ్ పూర్తిగా అంటే చేతులకు, క్రింది వైపు కూడ బటన్స్ ఉంచడం జరిగిందని పేర్కొన్నారు. మామూలుగా చేతులు పైకెత్తకుండానే ఈ షర్టు వేసి బటన్స్ పెడితే సరిపోతుందని, చేతులు ఎత్తాల్సిన అవసరం లేదని విఘ్నేష్ చెప్పారు. చేతులు పైకెత్తలేని వృద్ధులకు లేదా ప్రమాదవశాత్తు చేతులు విరిగిపోయిన వారికి చొక్కా చాలా సులభంగా ధరించవచ్చని విద్యార్థి వెల్లడించారు. దీనితో నాగసాన్‌పల్లి గ్రామస్థులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంకిషన్, ఉపాధ్యాయులు విగ్నేష్‌ను అభినందించారు.

ఫోక్సో కేసులో ఒకరికి సంవత్సరం జైలు, జరిమానా

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

ఫోక్సో కేసులో ఒకరికి సంవత్సరం జైలుతో పాటు రూ. 1100ల జరిమానాను అడిషనల్ డిస్ట్రిక్ట్ ఫోక్సో కోర్టు జడ్జి విధించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. హుస్నాబాద్ మండలంలోని పోతారం గ్రామానికి చెందిన బోయిని వంశీ హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక గ్రామంలో 16 సంవత్సరాల బాలికను స్కూలుకు వెళ్లి వచ్చే క్రమంలో ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని మానసికంగా శారీరకంగా హింసించడంతో సదరు బాలిక ఫిర్యాదు చేశారు. శుక్రవారం సిద్దిపేట ఫస్ట్ ఏడీజే ఫోక్సో కోర్టులో కేసు విచారణ చేపట్టిన అడిషనల్ డిస్ట్రిక్ట్ ఫోక్సో కోర్టు జడ్జి నిందితుడికి సంవత్సరం జైలుతో పాటు రూ.1100 జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

మిల్లర్ల అలసత్వాన్ని ఉపేక్షించేది లేదు

- ఈ నెల 31 వరకు సీఎంఆర్ పూర్తికి అవకాశం
- రైస్ మిల్లర్లకు తేల్చి చెప్పిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





నవతెలంగాణ-మెదక్

రైతుల నుంచి ప్రభుత్వపరంగా కొనుగోలు చేసి సమకూర్చిన ధాన్యాన్ని వేగవంతంగా మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరులోగా నిర్దేశిత కోటాకు అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ రైస్ నిల్వలను భారత ఆహార సంస్థకు చేరవేయాలని, అలసత్వం వహించే మిల్లర్లను ఉపేక్షించేది లేదని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లాలో అధిక శాతం సీఎంఆర్ పెండింగ్ ఉన్న మిల్లుల యజమాన్యులతో అత్యవసర సమావేశం నిర్వహించి సీఎంఆర్ కేటాయింపులపై కూలంకషంగా చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ ప్రభుత్వం ఈ నెల 31 వరకు నిర్దేశిత గడువుకు అవకాశం ఇచ్చిందని, అప్పటిలోగా బియ్యం పెట్టని మిల్లుల యజమానులపై ఆర్ఆర్ యాక్ట్ క్రింద స్థిర చరాస్తులు జప్తు చేయడమే కాకుండా క్రిమినల్ కేసులు తప్పవని హెచ్చరించారు. 13 నెలలు గడుస్తున్నా మిల్లర్ల అలసత్వాన్ని తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రతి రైస్ మిల్లులో పూర్తి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ మిల్లింగ్ జరగాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ విషయంలో నిర్లక్ష్యానికి తావు కల్పిస్తూ, నిబంధనలను ఉల్లంఘించే రైస్ మిల్లర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు వెనుకాడబోమని కరాఖండీగా తేల్చిచెప్పారు. సీఎంఆర్ కేటాయింపుల్లో జాప్యాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తున్నందున, ఇకపై మిల్లర్ల అలసత్వాన్ని తాము ఎంత మాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లాలోని రైస్ మిల్లులలో సీఎంఆర్ కేటాయింపుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అవసరమైతే ధాన్యాన్ని కొనుగోలు చేసి అయినా నిర్దేశిత గడువులోపు లక్ష్యానికి అనుగుణంగా సీఎంఆర్ డెలివరీ చేయాలని మిల్లర్లకు తేల్చి చెప్పారు. జిల్లా వ్యాప్తంగా అన్ని రైస్ మిల్లులలో తప్పనిసరిగా పూర్తి స్థాయి సామర్థ్యానికి అనుగుణంగా కస్టమ్ రైస్ మిల్లింగ్ జరుపుతూ ఈ నెలాఖరులోగా ఎఫ్‌సీఐకి నిల్వలు చేరవేయాలని గడువు విధించారు. అవసరమైతే ప్రైవేట్ ధాన్యం మిల్లింగ్‌కు విరామం ఇచ్చి, సీఎంఆర్ లక్ష్య సాధనపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, సాధ్యమైనంత వరకు ఎక్కువ మొత్తంలో బాయిల్డ్ రైస్ నిల్వలు అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు నెలకొని ఉంటే జిల్లా యంత్రాంగం తరఫున తప్పనిసరిగా వాటిని పరిష్కరిస్తామన్నారు. మిల్లర్లు పంపించే సీఎంఆర్ నిల్వలను వెనువెంటనే దిగుమతి చేసుకునేలా గోడౌన్ల వద్ద కూలీల సంఖ్య పెంచాలని, మిల్లర్లకు కోరిన వెంటనే గోడౌన్లలో బియ్యం దిగుమతి కోసం ఎక్కడ స్థలం అందుబాటులో ఉంటే అక్కడికి మిల్లర్లను అనుమతించాలని ఎఫ్‌సీఐ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ హరికృష్ణ, డిసిఎస్ఓ బ్రహ్మారావు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైస్ మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవతెలంగాణ-మెదక్

యువతరం స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని ముందుకెళ్లాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన, క్రీడా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లక్ష్యం వైపు ఉన్న శ్రద్ధ, ఆసక్తి, లక్ష్యసాధన వైపు కూడా చూపించాలన్నారు. అదే విజయ రహస్యం అన్న వివేకానందుని మాటలు గుర్తు చేసుకోవాలన్నారు. గురువు కోరిక మేరకు స్వామి వివేకానంద అమెరికాకు వెళ్లి అక్కడ హిందూ మత ప్రాశస్త్యం గురించి ఎన్నో ఉపన్యాసాలు చేశాడని, అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టిందని తెలిపారు. అందుకే వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. నిరుద్యోగులైన యువతీ యువకుల కోసం ప్రభుత్వం ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా బ్యూటిషన్, టైలరింగ్, సిసి టీవీ రిపేర్, మొబైల్ సర్వీసింగ్, కంప్యూటర్ కోర్సులలో శిక్షణ ఇస్తున్నామన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అందరికీ ఉద్యోగ అవకాశాలు రావడం చాలా కష్టమని స్వయం ఉపాధి ద్వారా ఎంతో అభివృద్ధి చెందవచ్చన్నారు. అనంతరం శిక్షణ పొంది పరీక్ష రాసి ఉత్తీర్ణులైన 142 మంది యువతీ యువకులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మశ్రీ, జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో శుక్రవారం స్వామి వివేకానంద 161వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మనోహరాబాద్ మండలంలోని పర్కిబండ గ్రామంలో కర్కల ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్కల అరవింద్ రెడ్డి, దామోదర్ రెడ్డి, మంచ శ్రీరామ్, వీరస్వామి, సాయిలు, సత్యనారాయణ, గణేష్, బుచ్చయ్య, రాజు, మరియు స్వామి వివేకానంద కమిటి సభ్యులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద స్వామి వివేకానంద జయంతిని ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎంపీటీసీ తమ్మలి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. హిందూ తత్వ చరిత్ర భారతదేశ చరిత్రలోనే ఒక ప్రముఖ వ్యక్తి రామకృష్ణ మఠం వ్యవస్థాపకుడని కొనియాడారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

స్వామి వివేకానంద అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని ఎంపీపీ జంగం శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో నిర్వహించిన వివేకానంద జయంతి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రపంచానికి మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆత్మవిశ్వాసంతో కష్టపడితే ఏమైనా సాధించవచ్చునని పేర్కొన్నారు. స్వామి వివేకానంద ఆయన జీవితంలో చేసిన పలు సంఘటనలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అలుగుల సత్యనారాయణ ప్రధానాచార్యులు వీరప్ప, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్, జంగం రాఘవులు, జనార్ధన్, క్రాంతి లాల్, జైహింద్ రెడ్డి, శ్రీనివాస్ సీతారామారావు, సతీష్ గౌడ్ సర్వేశ్వర్ మహంకాళి కృష్ణమూర్తి, నరసింహ చారి, శైలేష్ పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







నవతెలంగాణ-టేక్మాల్

స్వామి వివేకానంద నేటి యువతకు ఆదర్శప్రాయుడని, భారత దేశ సంస్కృతిని , సాంప్రదాయాలను ప్రపంచ దేశాలకు పరిచయం చేసిన గొప్ప వ్యక్తి అని సర్పంచ్ సుప్రజా భాస్కర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను నవ్య భారతి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. బస్టాండ్ వద్ద ఉన్న వివేకానంద విగ్రహానికి స్థానిక ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందుడు చూపిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా స్వప్న రవి, గ్రామ సర్పంచ్ సుప్రజా భాస్కర్, నవ్య భారతి యువజన సంఘం అధ్యక్షుడు నాయికోటీ భాస్కర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భక్తుల వీరప్ప, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, యువజన సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

లోక్ సభ ఎన్నికలకు కసరత్తు

స్పెషల్ సమ్మరి రివిజన్- 2024పై రాజకీయ పార్టీలతో సమావేశం

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-మెదక్

లోకసభ ఎన్నికల కసరత్తులో భాగంగా పోలింగ్ కేంద్రాల పెంపు వంటి అంశాలపై రాజకీయ పార్టీల నేతలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలని కలెక్టర్ రాజర్షి షా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి రాజకీయ పార్టీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జనాభా ప్రాతిపదికన పోలింగ్ కేంద్రాల పెంపు లాంటి అంశాలపై రాజకీయ పార్టీల నాయకుల అభిప్రాయం పరిగణలోకి తీసుకుంటామన్నారు. రేట్ చార్ట్‌పై రాజకీయ పార్టీల అభిప్రాయాలను వెల్లడించాలని తెలిపారు. స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024పై రాజకీయ పార్టీలు తమ అభిప్రాయాన్ని తెలియజేయాలన్నారు. ఫామ్ 6, 7లను పూర్తి చేయాలన్నారు. జనవరి 22 వరకు అభ్యంతరాల క్లైయిమ్స్ స్వీకరణ, ఫిబ్రవరి 2వ తేదీలోగా క్లైయిమ్స్ పరిష్కారం, ఫిబ్రవరి 8న తుది జాబితా వెలువడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మల్లేశం, ఇశ్రాత్ అలీ, శ్రీనివాస్, నర్సింలు, గౌస్ ఖురేషి, అంజనేయులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కుంట కట్టను పునర్మించిన ఇరిగేషన్ ఏఈ



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని తాడ్వాయి కుంట కట్టను ధ్వంసం చేసి కొందరు భూ వ్యాపారులు దారి చేసుకున్నారని 'నవతెలంగాణ' పత్రికలో ప్రచురితమైన స్పందనగా ఇరిగేషన్ ఏఈ ప్రదీప్ రెడ్డి సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రదీప్‌తో పాటు నార్సింగి తహసీల్దార్ షేక్ కరీం, ఆర్ఐ నవీన్, నార్సింగి ఏఎస్ఐ శంకర్, స్థానిక రైతులు పాల్గొన్నారు. అనంతరం ఏఈ ప్రదీప్ మాట్లాడుతూ నార్సింగి మండలంలోని తాడ్వాయి కుంట కట్ట ధ్వంసం విషయమై పత్రికలలో వార్త రావడంతో సంఘటన స్థలాన్ని పరిశీలించామన్నారు. కట్టను భూ వ్యాపారులు ధ్వంసం చేయలేదని, ధ్వంసం అయిన కట్ట పరిసరాలను పరిశీలిస్తే ముందు నుంచే అక్కడ ఎవరో దారి చేసుకుని వాడుకుంటున్నారన్నారు. భూ వ్యాపారులు ఉన్న దారినే చదును చేసినట్టుగా ఉందని, అక్కడ మట్టి తీసిన ఆనవాళ్లు కూడా లేవన్నారు. ఏదేమైనా కట్టను భూ వ్యాపారుల చేతనే పూర్తిగా నిర్మింప జేశామన్నారు. ప్రస్తుతానికి ఎలాంటి కేసులను నమోదు చేయలేదని, ఒక వేళ ఘటన పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



నవ తెలంగాణ-మెదక్ టౌన్

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని గురువారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో జాతీయ యువజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. కె.హుసేన్ మాట్లాడుతూ స్వామి వివేకానందుడు భారతీయ ధార్మికతను, సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడని కొనియాడారు. సీనియర్ అధ్యాపకులు గణపతి మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద జీవిత చరిత్ర చదవాలని, ఆయన ఆదర్శాలను పాటించాలని యువతకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఏ.సింహారెడ్డి, అకడమిక్ కో ఆర్డినేటర్ ఏ.సుధాకర్, యన్.యస్.యస్ కార్యక్రమ అధికారులు డా. కె.రాజా గౌడ్, డా. జె. విశ్వనాథం, ఏ.అన్నపూర్ణ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

గీతా కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని గీతా జూనియర్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను విద్యార్థినీలు ఉత్సాహంగా చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీలు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రాజు సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ పి రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, అధ్యాపక బృందం విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలను తెలిపారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సిద్దిపేట
శనివారం | 13 జనవరి 2024 | www.navatelangana.com

మండల స్థాయి వాలీబాల్ పోటీలు



నవతెలంగాణ-తొగుట

ముడికే రాజయ్య యాదవ్ జ్ఞాపకార్థం మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు ముడికే స్వామి యాదవ్ అన్నారు. మండల వాలీబాల్ క్రీడాకారులకు జనవరి 14వ తేదిన కానుగల్ గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పోటీలో పాల్గొనే వారు 13వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటల లోపు తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు డ్రా తీసి ఆదివారం ఉదయం 10 గంటలకు క్రీడలు ప్రారంభిస్తామన్నారు. ఆధారుకార్డు ప్రూఫ్ తప్పని సరి ఉండాలని సూచించారు. పోటీలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.2 వేలు, మెమోంటో, ద్వితీయ బహుమతి రూ.1000 మెమోంటో అందజేస్తామన్నారు. క్రీడల్లో పాల్గొనే వారు ముడికే అజయ్ 7989424702, ముచ్చర్ల అంజీ యాదవ్ 8106263312, ముడికే కర్ణాకర్ 9603775699, మారుపల్లి రమేష్ గౌడ్ 9866444679, మహమ్మద్ ఇబ్రహీం 6300060204 నెంబర్లను సంప్రదించాలన్నారు.

రన్ ఫర్ యాంటీ డ్రగ్



నవతెలంగాణ-సిద్దిపేట

స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో రన్ ఫర్ యాంటీ డ్రగ్" అనే నినాదంతో 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ 2కే కార్యక్రమాన్ని వన్‌టౌన్ ఎస్ఐ కృష్ణారెడ్డి జెండా ఊపి ప్రారంభించగా, గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో హిందూ వాహిని రాష్ట్ర సహా సంయోజక్ శివాజీ గణేష్ , విభాగ్ ప్రముఖ్ మిడుదొడ్డి సత్యం, జిల్లా సంయోజక్ బస్వరాజు సత్యం, జిల్లా సహ సంయోజక్ బండి కిరణ్ కుమార్, జిల్లా బాధ్యులు ప్రదీప్, అడ్వకేట్ శ్రీకాంత్, పరశురాములు, పట్టణ సంయోజక్ బి లక్ష్మణ్ ప్రసాద్, అజయ్, మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకోవాలి










నవ తెలంగాణ-సిద్దిపేట

స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని జాతీయ సాహిత్య పరిషత్ కవులు ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ల రాజేశం, కోణం పర్శరాములు, బస్వ రాజ్ కుమార్, బి సుధాకర్, రాచకొండ భూపాల్‌లు అన్నారు. విశ్వవ్యాప్తంగా హిందూ ధర్మం కోసం కృషి చేసిన స్వామి వివేకానందుడి బాటలో సాగాలన్నారు. ఆయన జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.

నవ తెలంగాణ-సిద్దిపేట

యువతలో జాతీయవాద భావాన్ని పెంపొందించి, తమ దేశ అభివృద్ధిలో పాల్పంచుకోవడానికి వివేకానంద స్ఫూర్తి ప్రదాత అని తపస్ జిల్లా అధ్యక్షులు ఊడెం రఘువర్ధన్ రెడ్డి అన్నారు. స్థానిక విక్టరీ టాకీస్ చౌరస్తాలో తపస్ ఆధ్వర్యంలో వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులలో జాతీయ భావాన్ని పెంపొందించి, ప్రపంచంలో భారతదేశ కీర్తిని చాటిన మహానుభావు డన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి పౌరుడు జాతీయ భావాన్ని పెంపొందించుకొని, దేశ పురోభివృద్ధిలో పాల్పంచుకున్నప్పుడే భారత్ విశ్వ గురువుగా ఆవిర్భవిస త్ుందన్నారు. వంద సంవత్సరాల క్రితమే భారతదేశం విశ్వ గురువుగా ఆవిర్భవిస్తుందని చెప్పిన దార్శనికుడు వివేకానంద అని అన్నారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా యువత నిర్వేదాన్ని పొందకూడదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్ , రాష్ట్ర బాధ్యులు తిరుపతి, శ్రీనాకర్ రెడ్డి, జనార్ధన్, మహేందర్ రెడ్డి, శివకుమార్, జిల్లా బాధ్యులు , వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

స్వామి వివేకానందుడు అందరికీ ఆదర్శప్రాయుడని గజ్వేల్ ఏసీపీ మడత రమేష్ అన్నారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి, జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏసీపీ మడత రమేష్, బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు సంఘాల నాయకులు పాల్గొని స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి యువతకు దిరత్వాన్ని నూరి పోశారన్నారు. గజ్వేల్ ప్రాంతంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న ప్రముఖులు గజ్వేల్ డిగ్రీ కళాశాల లెక్చరర్ లెఫ్టినెంట్ డాక్టర్ భవాని, కొడకండ్ల కు చెందిన ఎం డీ సలీం, చిత్రకారులు వంశీ కృష్ణ, టి వీ ప్రోగ్రాం సింగర్ అమరవాది శ్రీవాత్సవ్, కవి గోవర్ధన్ యువజన నాయకులు కుమ్మరి సంతోష్, రాళ్లబండి ప్రవీణ్ మొదలగు ప్రముఖులకు మెమోంటోలు ఇచ్చి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంతోష్, నరసింహ్మ చారి, ప్రకాష్, సురేష్, నాగరాజు, ప్రశాంత్ నర్సింలు, శేఖర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను బాలుర విద్యా సౌదంలోని డిగ్రీ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్, ఎన్.ఎస్.ఎస్ చైర్మన్, ప్రొఫెసర్ ఏ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంధకారంలో, మూఢనమ్మకాలతో ఉన్న భారతీయ సమాజాన్ని ఆధునికత వైపు నడిపించిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని కొనియాడారు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అఖండ భారతదేశాన్ని పర్యటిస్తూ హిందూ జీవన విధానాన్ని, భారతీయ నాగరికతను వివరించారన్నారు. యువతకు మార్గ నిర్దేశం చేసి యువతకి ఎల్లకాలం స్వామి వివేకానంద యూత్ ఐకాన్‌గా చరిత్రలో నిలిచిపోయారన్నారు. నేటి యువత డ్రగ్స్ సెల్ఫోన్ లాంటి వాటికి దూరంగా ఉండి నూతన ఆవిష్కరణలు ప్రయోగాలు చేసి భారతీయ గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేయాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ .ఎస్. రమేష్ బాబు, ఆర్. రామచంద్రం, డాక్టర్ పెద్దిరాజు, వైస్ ప్రిన్సిపల్ గణపతి, అకాడమీ కోఆర్డినేటర్ బాలరాజు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ లెఫ్ట్ నెట్ డాక్టర్ ఎం. భవాని, విద్యార్థులు, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నా దేశం.. నా భవిష్యత్తు అని పిలుపునిచ్చిన వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని రాష్ట్ర ఆయిల్ పామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమి రెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్‌లు కోరారు. శుక్రవారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో వివేకానందుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు బీఆర్ఎస్ సీనియర్, బీఆర్ఎస్‌వై నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

పట్టణంలో స్వామి వివేకానంద జయంతిని మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మాజీ మార్కెట్ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మెట్టయ్య, బీఆర్ఎస్ నాయకులు దుర్గ ప్రసాద్, గుంటుకు రాజు , బొగ్గుల సురేష్, కో అప్షన్ మెంబర్ రాజు, రమేష్ గౌడ్ , ఉమర్, పరమేష్ చారి, శ్రీనివాస్ రెడ్డి, మల్లేశం, శ్రీను, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో శుక్రవారం వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం చౌరస్తాలో వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాగుల వీరారెడ్డి, అమిరిశెట్టి ప్రవీణ్ కుమార్, రజినీకర్ రెడ్డి, తుపాకుల నరేష్, వెంకట్ రాంరెడ్డి, దాసరి శ్రీనివాస్, చొక్కారపు శ్రీనివాస్, నెల్లుట్ల లక్ష్మీ నర్స య్య వల్లపు రెడ్డి వేణు, కొండిల్ల రాజు, తోట హరీష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని శుక్రవారం చేర్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ యువ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారతదేశ ఖ్యాతిని, చరిత్ర, సంస్కృతిని, ఆచార సంప్రదాయాలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప ఆధ్యాత్మిక వేత్త శ్రీ స్వామి వివేకానంద అని కొనియాడారు. వివేకానందుని ఉపన్యాసాలు సందేశాలు, యువతకు ఆదర్శనీయమన్నారు. స్వామి వివేకానంద జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆత్మవిశ్వాసం ద్వారా విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. బలమే జీవనం బలహీనమే మరణమని వివేకానందుడు సూచించారన్నారు. బలమైన సమాజం కోసం మనమందరం పాటుపడాలన్నారు. యోగా ద్వారా శారీరక ఆరోగ్యం, మానసిక ఆరోగ్యం పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా యోగా గురువు బీర్యాని మనోహర్ విద్యార్థులకు యోగా కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎల్. పరశురాములు, కే. శ్రీధర్, బి. విద్యాసాగర్, కవిత, స్వప్న, శ్యాంసుందర్, బి. చంద్రమోహన్, సంపత్ కుమార్, రేవతి, కార్యాలయ సిబ్బంది భాను ప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారులకు పలకలు పంపిణీ చేసిన ఎస్ఐ దామోదర్



నవతెలంగాణ-చేర్యాల

వివేకానంద స్వామి జయంతి సందర్భంగా శుక్రవారం చేర్యాల పట్టణ కేంద్రం అంగడి బజారులో గల 11 వ అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు పురోహితుడు మర్మాముల రామచంద్రమూర్తితో కలిసి ఎస్ఐ దామోదర్ పలకలను పంపిణీ చేశారు. అంతకుముందు వివేకానంద స్వామి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తడక లక్ష్మణ్, తుమ్మలపల్లి గణేష్, అంగన్వాడి టీచర్ తాటి పాముల కృష్ణవేణి, చిన్నారులు పాల్గొన్నారు.

నేడు సిద్దిపేట నెక్లెస్ రోడ్డులో కైట్ ఫెస్టివల్



నవతెలంగాణ-సిద్దిపేట

కోమటి చెరువు నెక్లెస్ రోడ్డుపై కైట్ ఫెస్టివల్ శనివారం ఉదయం 10 గంటలకు బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం, యువజన విభాగం అధ్వర్యంలో నిర్వహిస్తున్నామని మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, పట్టణ అధ్యక్షులు కొండం సంపత్ రెడ్డిలు తెలిపారు. నెక్లెస్ రోడ్డుపై ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ఆకృతులతో ఉన్న పతంగులను ఎగరవేయడం జరుగుతుందని, పట్టణంతో పాటు గ్రామాలకు చెందిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సాయి, వజీర్, బిసి విభాగం అధ్యక్షుడు నగేష్, యూత్ అధ్యక్షులు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, రజని కాంత్ రెడ్డి, విద్యార్థి విభాగం అధ్యక్షులు మహిపాల్ గౌడ్, సమన్వయ కర్త రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఓ వ్యవస్థను పునరుద్ధరించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

గత ప్రభుత్వం రద్దు చేసిన గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను తిరిగి పునరిద్ధరించాలని దళిత బహుజన ఫ్రంట్ సిఎం ప్రజా వాణిలో విన్నవించారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ అవినీతి పేరుతో విఆర్ఓ వ్యవస్థను రద్దు చేసిన గత ప్రభుత్వం భూ పరిపాలనను విధ్వంసం చేసి పేదలకు భూ హక్కులను నిరాకరించిదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో భూ వివాదాల, భూ హక్కుల పరిష్కారానికి ఎంతో ఉపయోగపడ్డ విఆర్ఓ వ్యవస్థను పటిష్ఠ పరిచి పేదల భూ హక్కుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకొవాలని కోరారు. మ్యానువల్, డిజిటల్ భూ రికార్డులను గ్రామాలలో అందు బాటులో ఉంచాలన్నారు. వారసత్వంగా వచ్చే భూమి హక్కుల పేరు మార్పు చేసేందుకు గత ప్రభుత్వం పెట్టిన మ్యూటెషన్ ఫీజులను రద్దు చేసి ఉచితంగా మ్యూటెషన్ చేయాలన్నారు. .భూపరిపాలన ప్రజలకు అందుబాటులో ఉండాల న్నారు. ధరణిని సంస్కరించి పేదల అనుకూల భూవిధానాల మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకొవాలని, భూ సంస్కరణలు అమలు చేసి భూమి లేని పేదలకు భూ పంపిణీ చేయాలన్నారు. ధరణి అధ్యాయనం కొసం కమిటి వెయా డాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కమిటి ప్రజా, దళిత సంఘాలతో సమావేశాలు జరిపి వారి అభిప్రాయాలు తీసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

పార్లమెంట్ ఎన్నికల్లో క్రియాశీల పాత్ర పోషించాలి



నవతెలంగాణ-సిద్దిపేట

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్ నేతలు క్రియాశీల పాత్ర పోషించాలని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ కాంగ్రెస్ నూతన ఇంచార్జ్ దీప దాస్ మున్షి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్‌లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పూజల గోపీకృష్ణ ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాస్ మున్షి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గడప గడపకు తీసుకెళ్లాలని, ప్రజల్లో ఉండి వారి కష్టాలు తెలుసుకొని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారన్నారు.

పోరు గర్జనను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-చేర్యాల

ఎమ్మార్పీఎస్ టీఎస్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 29న హైదరాబాద్‌లో జరిగే పోరు గర్జనను జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ కోరారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం పోరు గర్జనకు సంబంధించిన కరపత్రాలను చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాదిగ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, డప్పు కొట్టే, చెప్పులు కుట్టే వృత్తిదారులకు నెలకు రూ.5000 లు పెన్షన్ ఇవ్వాలని, దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించాలన్నారు. ఎంపిక చేసిన లబ్ధిదారు లకు నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మంత్రివ ర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి అవలంబించి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమిగారి దామోదర్, హరి, కర్రోల్ల లింగయ్య, యాదయ్య, భూమిగారి మల్లేశం, ముస్త్యాల మల్లేశం పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైబ్రరీ పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ-గజ్వేల్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక గజ్వేల్‌లోని మల్లన్న సాగర్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు లైబ్రరీ పుస్తకాలు అందించారు. విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి స్థాయిలో స్థిరపడాలని లయన్స్ క్లబ్ నిర్వాహకులు సూచించారు. స్థానిక పాఠశాల హెడ్మాస్టర్ ఎండి. కరీముద్దీన్, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ సెక్రటరీ పరమేశ్వర చారి, లయన్స్ క్లబ్ రీజినల్ చైర్మన్ రాధాకృష్ణ, లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ ప్రెసిడెంట్ నేతి శ్రీనివాస్, డిస్ట్రిక్ క్యాబినెట్ ఆఫీసర్ కార్తీక్ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అయోధ్యలో అమర్నాథ్ అన్నదాన సేవ సమితి అన్నదానం



నవతెలంగాణ-సిద్దిపేట

అయోధ్య రామ మందిరం నిర్మాణంలో భక్తులకు అమర్నాథ్ అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాదం అందించే అవకాశం రావడం తమ పూర్వ జన్మ సుకృతమని అమర్నాథ్ అన్నదాన సేవ సమితి అధ్యక్షులు ఉప్పల భూపతి అన్నారు. శుక్రవారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశం మొత్తంలో 5 లాంగలర్లకు అవకాశం ఉండగా, సౌత్ ఇండియా నుంచి తమ సంస్థకు అవకాశం రావడం గొప్ప విషయమన్నారు. గత 12 సంవత్సరాలుగా అమర్నాథ్ యాత్రలో లంగర్ ఏర్పాటు చేసి అన్న ప్రసాదం అందిస్తున్న తమకు అయోధ్యలో సేవ చేసే భాగ్యాన్ని శ్రీరామ జన్మభూమి ట్రస్ట్ వారు కల్పించారన్నారు. అయోధ్యలో ఏర్పాటు చేసే అన్న ప్రసాద లంగర్‌కు కావాల్సిన సరుకులతో సిద్దిపేట నుంచి శనివారం సాయంత్రం లారీ బయలుదేరుతుందన్నారు. ప్రతి రోజు 8 వేల నుంచి 10 వేల మంది భక్తులకు అన్నదానం చేస్తామన్నారు. దాదాపు 50 నుంచి 60 రోజుల పాటు కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ సరుకుల లారీని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సిద్దిపేట వెంకటేశ్వర దేవాలయం వద్ద జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. సిద్దిపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలందరూ వెంకటేశ్వర దేవాలయం వద్దకు వచ్చి సర్కుల లారీని స్పర్శించి శ్రీరాముని కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి నేతి కైలాసం, సభ్యులు గ్యాదరి పరమేశ్వర్, తిప్పరాజు మధు, నల్ల నాగరాజు, నీలం యాదగిరి, పంపు శ్రీనివాస్, శరభయ్య పాల్గొన్నారు.

రైతుల శ్రేయస్సు కోసం ఆయిల్ శుద్ధి కర్మాగారం



నవతెలంగాణ-నంగునూరు

రైతుల శ్రేయస్సు కోసం 300 కోట్లతో ఆయిల్ శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేస్తున్నామని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండలంలోని నర్మెట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర నూనె గింజల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ అధ్వర్యంలో నిర్మిస్తున్న కర్మాగారం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, సర్పంచ్ అజీజ్ పాషా, ఎంపీటీసీ శనిగరం బాబు, బీఆర్ఎస్ నాయకులు ఆనగోని పర్శరాములు గౌడ్, రేకుల పల్లి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఓరుగంటి



నవతెలంగాణ-బెజ్జంకి

రాష్ట్ర పంచాయతీ రాజ్, స్త్రీ సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఆమె నివాసంలో శుక్రవారం రాష్ట్ర ఆహార భద్రత మండలి సభ్యులు ఓరుగంటి ఆనంద్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రితో భేటి అయి ఆహార భద్రత మండలి విధివిధానాలపై చర్చించామని ఓరుగంటి ఆనంద్ తెలిపారు.

ప్రతి ఒక్కరు ఆర్థిక అభివృద్ధి సాధించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని యూనియన్ బ్యాంక్ మేనేజర్ గేమ్ నాయక్ అన్నారు. శుక్రవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. మండలంలోని ధర్మారం గ్రామంలో భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు బ్యాంకులు అందిస్తున్న రుణాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు. బ్యాంకులో తీసుకున్న రుణాలను సకాలంలో లబ్ధిదారులు చెల్లించడం ద్వారా సిబిల్ స్కోర్ పెరుగుతుందన్నారు. సివిల్ స్కోర్ ఆధారంగానే ఏ బ్యాంక్ అయినా వినియోగదారులకు లోన్ ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. సక్రమంగా రుణాలు చెల్లించే వినియోగదారులకు బ్యాంకులు అండగా నిలుస్తాయన్నారు. ప్రధానమంత్రి మోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా తెలియజేశారు. గ్రామపంచాయతీ వద్ద మిరుదొడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప, ఉప సర్పంచ్ ఉప్పలయ్య, బీజేపీ నాయకులు వెంకటేష్, రవి, బాల్ రెడ్డి, కిషన్, పలువురు పాల్గొన్నారు.

ప్రజా పాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ పూర్తి



నవతెలంగాణ-గజ్వేల్

సంక్షేమ పథకాల కోసం దరఖాస్తులు మొత్తం 3,76,387 దరఖాస్తులు వచ్చాయి. ప్రజా పాలన దరఖాస్తుల ఆన్లైన్ డాటా ఎంట్రీ పూర్తయినట్లు తెలిసింది. ఇందులో భాగంగా సంక్రాంతి పండుగ రావడం సొంత గ్రామాలకు వెళ్లాలని ఉద్యోగ సిబ్బంది ఈ నెల 17 వరకు పూర్తి అవకాశం ఉన్నప్పటికీ అధికారులు త్వరగా పని పూర్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఈ నెల 6వ తేదీన ముగిసింది. అయితే మండల పరిషత్, మున్సిపల్, రెవెన్యూ కార్యాలయంలో డాటా ఎంట్రీ కొనసాగుతుంది. సమయం జనవరి 17తో ఎంట్రీ పూర్తి కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీ చేయడంతో డాటా ఎంట్రీ పూర్తి చేశారు. డాటా ఎంట్రీతో కంప్యూటర్లు నెట్వర్కు, సాఫ్ట్వేర్ సమస్యలు అప్పుడప్పుడు తలెత్తిన అధికారులు సమయపాలనతో దరఖాస్తుల ఎంట్రీ పూర్తి చేశారు. అక్కడక్కడ జిల్లాలో కొంత సిబ్బంది కొరత కూడా ఉన్నా పూర్తి చేశారు. కొన్నిచోట్ల పుష్కలంగా సిబ్బంది ఉన్నప్పటికీ కంప్యూటర్లు నెట్వర్కు సరిగ్గా రాకపోవడం వల్ల ఇబ్బందులు పడినా, వెంటనే మరమ్మతులు చేసుకుని పూర్తి చేశారు. సిద్దిపేట జిల్లాలో అన్ని మండలాలు, మున్సిపల్‌లో డాటా ఎంట్రీ పూర్తి అయినట్లు సమాచారం. జిల్లాలోని 489 గ్రామపంచాయతీలు, 5 మున్సిపాలిటీలో 552 మంది డాటా ఆపరేటర్లకు శిక్షణ పొంది పనుల్లో నిమగ్నమయ్యారు. మున్సిపల్ వార్డుల్లో ఈ దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు పత్రాలను ఉచితంగా అందజేశారు. గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత, రైతు భరోసా పథకాలకు సంబంధించిన వివరాలను పొందుపరిచేలా వీటిని రూపొందించారు. జిల్లాలో మరో 80వేల కొత్త రేషన్ కార్డులు అవసరమని తెలుస్తోంది. ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ చేయడానికి నియమించిన డాటా ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడంతో పనులు తొందరగా పూర్తయినట్లు అధికారులు భావిస్తున్నారు. ఒక్కో గ్రామానికి ఒక డేటా ఎంట్రీ ఆపరేటరు, అదే విధంగా మున్సిపాలిటీల్లోని ఒక్కో వార్డుకు ఒక ఆపరేటర్‌ను ఏర్పాటు చేయించి పనులు పూర్తి చేశారు. ఐదు గ్యారంటీలకే కాకుండా వ్యక్తిగతంగా కూడా అనేక సమస్యలపై ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా జిల్లాలో 552 మంది డాటా ఎంట్రీ ఆపరేటర్లతోపాటు 26 మంది మాస్టర్ ట్రైనర్లు దరఖాస్తులన్నీ ఆన్లైన్ చేసేలా సిబ్బంది కృషి చేశారు. ఏయే పథకాలకు ఎవరు దరఖాస్తు చేశారనే విషయాన్ని కూడా ఆన్‌లైన్ లో పొందుపర్చారు. జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల కింద భూములు ఇండ్లు కోల్పోయిన వారు కూడా తమకు పూర్తి స్థాయిలో ప్యాకేజీ రాలేదని దరఖాస్తు చేసుకున్నారని సమాచారం. ఏది ఏమైనా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ఎంట్రీ చేసేందుకు మరింత సమయం పట్టే అవకాశం ఉంటుందని అనుకున్నప్పటికీ పూర్తి చేశారు.

సమాజ హితమే తమ అభిమతం



నవతెలంగాణ-మిరుదొడ్డి

సమాజ హితమే తమ అభిమతంగా నైపుణ్య యువజన సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలు శ్లాఘనియమైందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని స్థానిక సీతారామచంద్రస్వామి దేవాలయం కళ్యాణ మండపంలో నైపుణ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు రమేష్ ఆధ్వర్యంలో సిద్దిపేటకు చెందిన అర్విన్ సూపర్ స్పెషాలిటీ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న 960 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత సన్మార్గంతో ఉన్నత ఆశయాలను సాధించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు ఆర్‌విఎన్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నైపుణ్య స్వచ్ఛంద సంస్థ చైర్మన్ ఐలయ్య, ఎంపీపీ సాయిలు, సర్పంచి రాములు, భారాస, కాంగ్రెస్ పార్టీల మండలాధ్యక్షులు అంజిరెడ్డి, వల్లాల సత్యనారాయణ,గంజి కొండల్ రెడ్డి, రమేష్, రాజేశం, మల్లయ్య, స్వామి, యాజమాన్యం ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

తోటి స్నేహితునికి సాయం



నవతెలంగాణ-గజ్వేల్

అర్‌అండ్ అర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ గజ్వేల్‌కు చెందిన జయాల యాదగిరి కుటుంబానికి శుక్రవారం రాణిమైత్రి అసోసియేషన్ సభ్యులు కె. రవికుమార్, బండ్ల స్వామి, ఎస్.వి. రామారావు, బి. విజయలక్ష్మి, జి. భ్రమరాంబ పరామర్శించి ఆర్థిక సహాయం రూ. 10వేలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా రాణిమైత్రి సభ్యులు మాట్లాడుతూ యాదగిరికి గత ఐదు నెలల క్రితం గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ వద్ద గల రింగ్ రోడ్డు చౌరస్తా రోడ్డు పూర్తి కాకపోవడంతో అద్వాన స్థితిలో ఉన్న రోడ్డు ప్రదేశంలో ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మరో ద్విచక్ర వాహనం వచ్చి ఢీకొనడంతో యాక్సిడెంట్‌లో తలకు గాయమై కోమలోకి వెళ్లినట్లు వారు తెలిపారు. ఆ కుటుంబ పరిస్థితి చాలా దీనస్థితిలో ఉన్నదని, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని, మానవత వాదులు ఆదుకోవాలని కోరారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ముగ్గుల పోటీలు



నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం గవ్వకమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు గవ్వ వంశీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగు రంగుల ముగ్గులతో కళాశాల ఆవరణను అందంగా ముస్తాబు చేశారు. ఇలాంటి కార్యక్రమాలతో మరింత ప్రోత్సాహం అందుతుందని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ప్రథమ బహుమతికి రూ. 1000 షీల్డ్, ద్వితీయ బహుమతికి రూ. ఆరు వందల నగదు, షీల్డ్ అలాగే తృతీయ బహుమతికి నాలుగు వందల రూపాయలతో పాటు షీల్డ్ అందజేశారు. పోటీలో పాల్గోన్న మహిళలకు కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డి, సంకల్ప సేవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వలస సుభాష్, సామాజిక కార్యకర్త వేల్పుల శంకర్, నాయకులు గడిపె సుజిత్, అధ్యాపకులు రాజమౌళి, కోతి యాదగిరి, రాజేశ్వర్‌రెడ్డి, సీతారామయ్య, రజిత, నీరజ, సుజాత, శ్రీనివాస్, నరేష్, అశోక్, కళావతి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాల తరలింపు పట్ల సీపీఐ నిరసన



నవతెలంగాణ-చేర్యాల

మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సిద్దిపేటకు తరలించడం పట్ల సీపీఐ ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ కళాశాలను సిద్దిపేటకు తరలించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు కుట్ర ఉందని ఆరోపించారు. మండల కేంద్రంలో గత 8 సంవత్సరాలుగా కళాశాలను నిర్వహించి, స్వంత భవన నిర్మాణం పేరిట సిద్దిపేటకు తరలించడం సరికాదన్నారు. కరీంనగర్, హైదరాబాద్ నుంచి వచ్చే అధ్యాపకుల ప్రయాణ సౌకర్యం కోసమే కళాశాలను చేర్యాల నుంచి సిద్దిపేటకు తరలిస్తున్నారని ఆరోపించారు. కళాశాలను తరలించడంలో మాజీ మంత్రి హరీశ్‌రావు హస్తం ఉందని, చేర్యాల ప్రాంత అస్తిత్వాన్ని దిగజార్చేందుకు హరీశ్‌రావు కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి కళాశాలను చేర్యాలలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, కొమ్మరాజుల తిరుపతి, కర్రె యాదగిరి, ఆరేపల్లి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జీరో నుంచి జిల్లాలోనే మొదటి స్థానంలో నిలిపిన ఘనత మాది



నవతెలంగాణ-దుబ్బాక

జీరో స్థాయి నుంచి జిల్లాలోనే మొదటి స్థానంలో దుబ్బాక పీఏసీఎస్‌ను నిలిపిన ఘనత తమదని, తమపై అనవసరంగా నిందలు వేస్తే ఊరుకునేది లేదని పీఏసీఎస్ మాజీ చైర్మన్ అమ్మన రవీందర్ రెడ్డి హెచ్చరించారు. శుక్రవారం దుబ్బాకలో విలేకరు లతో ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సే లక్ష్యంగా తమ పాలకవర్గం తెల్ల కాగితం వలే పని చేశామన్నారు. ప్రస్తుత చైర్మన్ కైలాష్ చేసిన పాపాన్ని తమపై రుద్దడం భావ్యం కాదన్నారు. రైతుల డబ్బులు కొల్లగొట్టిన ప్రస్తుత చైర్మన్ కైలాష్ దగ్గర నుంచి ప్రతి రూపాయిని కక్కించేదాకా వదిలిపెట్టబోనని, డీసీఓ, పై స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి డబ్బులు రాబడతామన్నారు. మీరు చేసిన పాపాలను గత పాలకవర్గంపై నిందలు వేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ డైరెక్టర్ కట్కూరి రామచంద్రం తదితరులు ఉన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-కొండపాక

అయిల్ ఫామ్ సాగులో తీసుకోవాల్సిన మెలకువలపై రైతులకు అధికారులు శుక్రవారం అవగాహన కల్పించారు. కొండపాక ఐకెసి భవనం లో జరిగిన సమావేశంలో అధికారులు సాగుపై తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. సాగు చేసిన మొక్కలను ఎలా సంరక్షించుకోవాలనే విషయాలను తెలిపారు. అనంతరం పీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డికి చెందిన ఆయిల్ పామ్ ఫీల్డ్‌ను సందర్శించి డ్రిప్ ఫిల్టర్ ట్యాంక్ మెయింటెనెన్స్ గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి పండరి, నెట్ ఫిన్ కంపనీ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటేష్, మండల వ్యవసాయ వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని, వ్యవసాయ విస్తరణ అధికారులు మౌనిక, రమ్య పాల్గొన్నారు.

వివేకనందుని జీవితం ఆదర్శనీయం



నవతెలంగాణ-దుబ్బాక

స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలని ప్రతి ఒక్కరికి ఆయన జీవితం ఆదర్శనీయమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వివేకానంద 161వ జయంతి సందర్భంగా దుబ్బాక పురపాలిక కేంద్రంలో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి ఉత్స వాల్లో ఆయన పాల్గొన్నారు. వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి, కౌన్సిలర్లు దుబ్బాక బాలకృష్ణ గౌడ్, ఆస యాదగిరి, ఇల్లందుల శ్రీనివాస్, ట్రస్మ సభ్యులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో దుబ్బాకకు ర్యాంకుల పంట



నవతెలంగాణ-దుబ్బాక

స్వచ్ఛ సర్వేక్షన్ 2023 కు సంబంధించి పారిశుద్ధ్య నిర్వహణ, గార్బేజ్ ఫ్రీ సిటీ, పలు విభాగాల్లో దుబ్బాక మున్సిపాలిటీకి ర్యాంకుల పంట పండింది. జాతీయ స్థాయిలో 476వ, రాష్ట్ర స్థాయిలో 18వ, జోనల్ స్థాయిలో8 వ స్థానం దక్కిందని దుబ్బాక మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి తెలిపారు. రానున్న రోజుల్లో దుబ్బాక మున్సిపాలిటీని అన్ని విభాగాల్లో ముందుంచేలా కృషి చేస్తామన్నారు. ఇంతటి ఖ్యాతిని పొందడానికి సహకరించిన మున్సిపల్ ప్రజలు, పాలకవర్గం, సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు

ప్రభుత్వ భూమిలోనే పంచాయతీ భవన నిర్మాణం

నవతెలంగాణ-బెజ్జంకి

ప్రభుత్వ భూమిలోనే చీలాపూర్ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపడుతున్నామని సర్పంచ్ రావుల మొండయ్య శుక్రవారం వెల్లడించారు. గత కొన్నేళ్ల క్రితం నుంచి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నర్సరీ భూమిలోనే పంచాయతీ భవన నిర్మాణం చేపట్టామన్నారు. రాజకీయ కుట్రలో భాగంగానే భవన నిర్మాణంపై వివాదం సృష్టిస్తున్నారని సర్పంచ్ మొండయ్య తెలిపారు.

కార్మిక వ్యతిరేక విధానాలకు చరమగీతం పాడాలి

- డ్రైవర్లకు నష్టం చేసే కేసును రద్దు చేయాలి
- సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



నవతెలంగాణ-గజ్వేల్

కేంద్ర ప్రభుత్వం డ్రైవర్లకు నష్టం చేసే విధంగా తెచ్చిన కేసును రద్దు చేయాలని, కార్మికుల, ప్రజల మధ్య ఘర్షణ విధానాలకు పాల్పడుతున్న మతోన్మాద బీజేపీ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య సూచించారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిట్ అండ్ రన్ 106 12 కేసును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు ప్రజలపై నిత్యావసర సరుకుల ధరలు పెంచి పన్నులు విధిస్తూ భారాలు పెంచిందన్నారు. మరో పక్కన ఉన్న ఉపాధితో కుటుంబాల గడవక అవస్థలు పడుతుంటే దేశంలో ఉన్న 20 కోట్ల మంది రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్ల పొట్ట కొట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం హిట్ అండ్ రన్ కేసు తయారు చేసిందన్నారు. దీంతో డ్రైవర్ల కుటుంబానికి రక్షణ లేకుండా చేసిందన్నారు. ప్రమాదాలు అరికట్టడం కోసం చర్యలు చేపట్టకుండా ప్రమాదాల వల్ల మృతి చెందితే డ్రైవర్ 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు 10 లక్షల రూపాయలు జరిమానా విధించాలని చట్టం చేసిందన్నారు. వస్తు సేవల రంగంలో రవాణా రంగానికి ముఖ్యమైన ప్రాధాన్యత ఉందని, డ్రైవర్లు కీలక బాధ్యతగా వ్యవహరిస్తూ పనిచేయడం జరుగుతుందన్నారు.

ఇందూర్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు





నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని ఇందూరు ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను నిర్వహించారు. సంబరాల్లో భాగంగా ఆటల పోటీలను, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి భోగి మంటలను పెట్టారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. పతంగులను ఎగరవేశారు. స్టాఫ్ అండ్ స్టూడెంట్స్ ర్యాంప్ వాక్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.పి. రాజు మాట్లాడుతూ ఇందూరు కళాశాలలో ప్రతి సంవత్సరం సంక్రాంతి సంబరాలు జరుపుతున్నామని, అదేవిధంగా ఈ సంవత్సరం సంక్రాంతి సంబరాలు నిర్వహించామన్నారు. విద్యార్థులు తమ చదువుతోపాటు ఇలాంటి సంప్రదాయాలు కార్యక్రమాలు చేయడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో ఆనందంగా ఉందన్నారు. ముగ్గుల పోటీలో విజయాలు సాధించిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ హెచ్ ఓ డి డాక్టర్ మల్లేశం, సివిల్ హెచ్వోడీ శ్రీనివాస్, ఈఈఈ హెచ్ ఓ డి ఎల్ ఎస్ రావు, హెచ్ ఓ డి మెకానికల్ పోచయ్య, హెచ్ ఓ డి ఎం బి ఏ రహీం సుల్తానా, పిఆర్వో బొడ్డు రఘు , హిమ బిందు, భాగ్య, స్వప్న, త్రివేణి, మానస, అపర్ణ,, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన ఇంటర్ జిల్లా కబడ్డీ పోటీలు



నవతెలంగాణ-గజ్వేల్

కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2023-24 పోటీలను గురువారం రాత్రి ప్రారంభించగా శుక్రవారం రెండవ రోజు కబడ్డీ క్రీడలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి క్రీడాకారులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. బాల బాలికలు కబడ్డీ పోటీల్లో తలపడుతున్నారు. గజ్వేల్‌లోని ఐఓసి పక్కనే ఉన్న మైదానంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నేతి చిన్న సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి రోజు గురువారం రాత్రి కబడ్డీ పోటీలను ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్ఎసి చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజ మౌళి, తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ జిల్లాల నుంచి వచ్చిన కబడ్డీ క్రీడాకారులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా గౌరవ వందనం స్వీకరించారు. రెండవ రోజు కబడ్డీ పోటీలో క్రీడాకారులు పోటిపడుతున్నారు. ఈ సందర్భంగా రెండవ రోజు సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులు నేతి సంతోష్ కుమార్ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణం రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వేదిక కావడం అభినందనీయమన్నారు.. ఈ కబడ్డీ పోటీలలో 33 జిల్లాల నుంచి పాల్గొంటున్న యువతీ, యువకులకు శుభాకాంక్షలు తెలిపారు. సుమారు వెయ్యి మంది క్రీడాకారులు కబడ్డీ ఛాంపియన్ షిప్‌లో పాల్గొంటున్నారని, వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులకు స్వాగతం పలికారు. గజ్వేల్లో రాష్ట్ర స్థాయి క్రీడలు జరగడం గర్వకారణమన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి గ్రామాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో క్రీడాప్రాంగణాలను ఏర్పాటు, గజ్వేల్లో రాష్ట్ర స్థాయి కబడ్డీ క్రీడలు ఏర్పాటు చేయడం పట్ల చాలా సంతోషంగా ఉందన్నారు. నాలుగు రోజుల పాటు జరగనున్న పోటీలకు సహకరించాలని ప్రతి ఒక్కరికి సూచించారు. రెండో రోజు గజ్వేల్‌లో జరుగుతున్న క్రీడలను స్థానిక ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారన్నారు. ఇందులో భాగంగానే మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ లింగం, రాష్ట్ర కబడ్డి మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సిద్దిపేట జిల్లాకబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కుంటనోళ్ళ శివకుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు కాసాని వీరేశం. జ్యోతీశ్వర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, ఎంపిపి దాసరి అమరావతి, స్థానిక కౌన్సిలర్ కీర్ల శ్యామల కనకయ్య, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య, తలకొక్కుల భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, నాయకులు విరాసత్, విష్ణువర్ధన్ రెడ్డి, హనుమంత రెడ్డి. గంగిశెట్టి రవీందర్, గుంటుకు రాజు, ఉత్తునూరి సంపత్ తదితరులు అందుబాటులో ఉండి క్రీడాకారులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు.

ఘనంగా సంక్రాంతి సంబరాలు





నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ప్రతిబింభించేలా సంక్రాంతి సంబరాలను మండలంలోని రిమ్మనగుడ సమీపంలో సురభీ దయాకర్‌రావు ఫార్మసీ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ముగ్గులను అందగా తీర్చిదిద్ది, భోగిమంటలు పెట్టి విద్యార్థినీలు పాటలు పాడుతూ భోగిమంటల చుట్టూ ఉల్లాసంగా తిరిగారు. విద్యార్థులు కైట్ ఫెస్టివల్‌లో పాల్గొని సంతోషంగా గడిపారు. సంక్రాంతి పండగవేల తయారు చేసే చకినాలు, గారెలు, చేగోడీలు, నువ్వుల ముద్దలు వివిధ రకరకాల పిండి వంటలను విద్యార్థులు సిద్ధం చేసి స్టాల్స్ పెట్టి తెలంగాణా సంస్కృతిని తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాచర్ల వెంకట రమణ మాట్లాడుతూ కళాశాల చైర్మన్ ఎమ్మెల్సీ సురభి వాణీదేవి ఆదేశాల మేరకు కళాశాలలో సంక్రాంతి సంబరాలను ఎంతో వైభవంగా జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. సంక్రాంతి పండుగ గొప్పదనం చాటుతూ గొబ్బెవ్మలు పెట్టి పాలు పొంగించడం, భోగి మంటలు, పతంగులు ఎగురవేయడం, తెలంగాణ పిండి వంటలును నేటి తరానికి పండుగ మూలాలు మరిచిపోకుండా గుర్తు చేశారన్నారు. కళాశాలలో విద్యార్థులకు చదువుతో పాటు వివిధ రకాల పండుగల విశిష్టత తెలియజేయడం, క్రీడలు వంటి కార్యక్రమాలు చేయడం వల్ల విద్యార్థుల్లో మన సంస్కృతి గొప్పదనం గురించి అవగాహన కలుగు తుందన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది డాక్టర్ ఎస్. ఫణీంద్ర, డాక్టర్ ఆర్. నిర్మల, డాక్టర్ స్వాతి, సి.హెచ్. నరేష్ రెడ్డి, సౌమ్య, సౌందర్య, ఈశ్వర్, భారతి, బి.అరుణ, లుబ్న, రాజేశ్వరీ, కృష్ణా, మజీద్, కే.అరుణ, రజిత, పురుషోత్తం రెడ్డి, కరుణాకర్, అనిల్, లింగం పాల్గొన్నారు.

శ్రీచైతన్యలో సంక్రాంతి సంబరాలు

పురస్కరించుకొని స్థానిక రంగధాంపల్లి శ్రీచైతన్య పాఠశాల-3లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమ నృత్యప్రదర్శనలతో, ఆటపాటలతో అలరించారు. కొందరు విద్యార్థులు హరిదాసు వేశధారణలతో, కొందరు గోదాదేవి వేశధారణలతో, సాంప్రదాయ వస్త్రాలతో అలరించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, పతంగుల పోటీలు పాఠశాల యాజమాన్యం నిర్వహించారు. భోగిమంటలు వేశారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం మధు, ప్రిన్సిపల్ రాజశేఖర్, అకాడమిక్ డీన్ రాజేంద్రప్రసాద్, ప్రైమరీ ఇంఛార్జి మహాలక్ష్మి, సరిత, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు పరిశీలించిన సర్పంచ్



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని దూల్మిట్ట గ్రామంలో ఎస్సీ కాలనీ, 9, 6వ వార్డులలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణు గోపాల్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు మధు, గ్రామస్తులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదని కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగర రవి హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతల అవినీతి అక్రమాలు, కబ్జాల గుట్టు వెలికి తీసి చట్టపరంగా శిక్షపడేదాకా విశ్రమించబోమన్నారు. శుక్రవారం సీఎస్ఆర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అవినీతికి పాల్పడ్డ డబ్బులను చెల్లించాల్సిందిగా పీఏసీఎస్ జిల్లా అధికారులుచైర్మన్ కైలాష్, మాజీ సీఈఓ లక్ష్మారెడ్డిలకు నోటీసులు ఇచ్చింది నిజం కాదా అని ప్రశ్నించారు. తప్పు చేయనప్పుడు భయమెందుకని, అవిశ్వాసం పెట్టిన కొంతమంది డైరెక్టర్లను గోవా క్యాంపుకు ఎందుకు తీసుకెళ్లారని ధ్వజమెత్తారు.22 ఏ సర్వే నంబర్‌లో బీఆర్ఎస్ నాయకులు భూ కబ్జాలు, అక్రమాలకు పాల్పడ్డారని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో జరిగిన అక్రమాలను కూడా వెలికి తీస్తామన్నారు. ఎక్కడ వీరి అవినీతి అక్రమాలను బయటపెడతాయోనని తమ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ దుబ్బాక మండల ఉపాధ్యక్షుడు కడుదూరి నరేందర్ రెడ్డి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామ్ నరేందర్, దుబ్బాక నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల భరత్, దుబ్బాక మున్సిపల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇస్తారిగల్ల మల్లేశం, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి, గుండెల్లి దుర్గయ్య, వడిచర్ల వెంకటేశం, తొట్ల చంద్రంపాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



నవతెలంగాణ-గజ్వేల్

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేతాయని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండలంలోని హమ్మదిపూర్ గ్రామంలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడా రంగానికి గత ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు నేతృత్వంలో రాష్ట్రంలో క్రీడాకారులను ఎంతో ప్రోత్సహించిందన్నారు. క్రీడా రంగానికి మండలంలో 25 ఎకరాల స్థలాన్ని కేటాయించి క్రీడా విలేజ్ నిర్మించేందుకు ప్రయత్నం చేసిందన్నారు. క్రీడాకారులుగా రాణించాలన్నారు. అన్ని రకాల క్రీడాకారులను ప్రోత్సహించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా సంపత్ కుమార్



నవతెలంగాణ-నంగునూరు

మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా శుక్రవారం గౌరబోయిన సంపత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కొండిల్ల రాజు, ప్రధాన కార్యదర్శిగా సొప్పరి ఎల్లదాస్, కోశాధికారిగా చింతల్ రాజు, సభ్యులుగా జంగిటి శీను, కన్నారపు రాములు, జంగిటి ఆంజనేయులు, వస్తాల యాదగిరి, గాడి చెర్ల సంపత్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌరబోయిన సంపత్ కుమార్ మాట్లాడుతూ ముదిరాజ్ సమస్యల కొరకు పోరాడుతానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బలమే జీవితం..బలహీనతే మరణం



నవతెలంగాణ-బెజ్జంకి

బలమే జీవితమని, బలహీనతే మరణమని ఎంపీపీ నిర్మల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో యువ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్వామి వివేకానంద జయంతిలో ఎంపీపీ నిర్మల, తహసీల్దార్ శ్యామ్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య, పాల్గొని వివేకానంద విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు యువత భవిష్యత్తుకు దోహదపడుతాయన్నారు. వివేకానందుని ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాజ్ పురోహిత్ భగత్ సింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల బోధన సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులు హజరయ్యారు.

స్థలాన్ని కబ్జా చేయలేదు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలో కొంత స్థలాన్ని కబ్జా చేశానని తనపై వస్తున్న ఆరోపణలలో ఎలాంటి నిజం లేదని కౌన్సిలర్ బ్రహ్మం తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలోని 1640 సర్వే నంబర్‌లో మొత్తం రబ్బా 2 ఏకరాల 11 గుంటలు ఉండగా, అందులో 1 ఏకరం 5 గుంటలు మాత్రమే పట్టేదారు నదిమొద్దిన్ దగ్గర నుంచి కొనుగోలు చేశానని, ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ స్థలానికి సంబంధించిన అన్ని రకాల పత్రాలు తమ వద్ద ఉన్నాయన్నారు. ఎన్నో సంవత్సరాలుగా పట్టాదారులుగా ఉంటున్న వారి వద్ద నుంచి తాను నేరుగా ఈ స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్నానని తెలిపారు. అయితే ఆ స్థలంపై ఎలాంటి హక్కులు లేకుండా పత్రాలు సృష్టించిన కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఈ స్థలాన్ని ప్లాట్లుగా చేసి అమాయకులకు అమ్ముకున్నారని ఆరోపించారు. ఈ సంఘటనపై న్యాయస్థానంలో ఇంజెక్షన్ ఆర్డర్ కూడా తీసుకున్నామని చెప్పారు. న్యాయస్థానంలో తనను ఏదుర్కొలేక అసత్య ఆరోపణలు చేయడం మంచిది కాదన్నారు. పైగా తాను కొనుగోలు చేసిన స్థలంలోకి తాను వెళితే కబ్జా చేస్తున్నారని చెప్పడం అవివేకమన్నారు. ఈ విషయంలో తనపై నిరాధారణ అభియోగం మోపిన వారిపై పరువు నష్టం దాఖా వేస్తానన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించి 1640 సర్వే నెంబర్ పై పూర్తి విచారణ జరిపి తమకు, తమతో పాటు ప్లాట్లు కొన్న వారికి న్యాయం చేయాలని కోరారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

నవ తెలంగాణ-సిద్దిపేట

కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను పట్టణంలోని ఇందిరా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం, అత్తుఇమామ్‌లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ధిలో ముందుకు వెళుతున్నదన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవితాలు మారుతాయని రెండుసార్లు బీఆర్ఎస్‌కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. రానున్న ఎంపీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దం లక్ష్మి, జి శ్రీనివాస్, మార్క సతీష్ గౌడ్, దాసరి రాజు, గయాజుద్దీన్, రషీద్, దాస అంజయ్య, సలీం, స్వప్న , రజిత, మమ్మద్ స్టైల్, అక్బర్, రఘుపతి, మహారాజ్, రాకేష్ యాదవ్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు బ్లాంకెట్స్ పంపిణీ

ప్రియాంక గాంధీ పుట్టినరోజు సందర్భంగా పాత బస్టాండ్ వద్ద నిరుపేదలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మర్కా సతీష్ కుమార్ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ చేశారు. అంతకు ముందు కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పిసీసీ అధికార ప్రతినిధి దాస్ అంజయ్య, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మ, సిద్దిపేట అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, సాయి చరణ్, రోహిత్, నంగునూరు మండల అధ్యక్షురాలు వసంత, సుమలత, ఎల్లమ్మ, స్వప్న , రజిని, శ్రీనివాస్, జైన తదితరులు పాల్గొన్నారు.



ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ..

ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన టీపీసీసీ సభ్యులు దరిపల్లి చంద్రం, ఎన్ ఎస్‌యుఐ రాష్ట్ర కోఆర్డినేటర్ దాసరి రాజు, రాష్ట్ర కార్యదర్శి కొండలవాడి సతీష్, నియోజకవర్గ అధ్యక్షులు బడికొల్ రాకేష్ యాదవ్, రూరల్ మండల అధ్యక్షులు గ్యార రఘుపతి, నంగునూర్ మండల అధ్యక్షులు పిల్లి మహేష్, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి సంపత్, నాయకులు అక్బర్, మొగిలి రాకేష్, సంతు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





సంక్రాతికి ఉరికెళ్తున్నారా జాగ్రత్త : సీపీ. డాక్టర్ బి. అనురాధ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్ : సంక్రాతి పండుగ సెలవులలో సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ప్రజలు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సీపీ. డాక్టర్ బి. అనురాధ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసుల సూచనలు పాటించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మీ లోకేషన్, ట్రావెల్స్ ప్లాన్స్, ఎప్పుడు ఎక్కడికి వెళ్తున్నాం అనే అప్డేట్స్ పెట్టవద్దన్నారు. ఇంట్లో సీసీ కెమెరా అమర్చుకోవటం మంచిదన్నారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనపడితే వెంటనే పోలీసులకి, డయాల్ 100కి సమాచారం అందించాలన్నారు. తాము చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, పోలీసుల సలహాలు సూచనలు తప్పకుండా పాటించి దొంగతనాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఊరికి వెళ్లాల్సి వస్తే విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని, లేదంటే మీ ఇంట్లోనే రహస్య ప్రదేశంలో దాచుకోవాలని, బీరువా తాళాలను ఇంట్లో ఉంచకుండా, తమతో పాటే తీసుకెళ్లాలన్నారు.

పలువురికి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-దుబ్బాక : ఇటీవలే మరణించిన పలువురి కుటుంబాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. దుబ్బాక వైస్ ఎంపీపీ అస్క రవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రామక్రిష్ణ ప్రభును, కొండ కృష్ణ కుటుంబ సభ్యులను, అనారోగ్యంతో బాధపడుతున్న పెంబర్తి శ్రీశైలంను ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. బాధితుల కుటుంబాలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు.

జిల్లా స్వేరోస్ నెట్వర్క్ నూతన కమిటీ నియామకం

నవతెలంగాణ-సిద్దిపేట



స్వేరోస్ నెట్వర్క్ అనుబంధ సంఘాలుగా ఉండి, గత 14 సంవత్సరాలుగా వివిధ శాఖలుగా ఉన్న నెట్వర్క్‌లను మళ్ళీ అన్ని శాఖలను ఏకం చేస్తూ ఒకే స్వేరోస్ నెట్వర్క్‌గా ఏర్పాటు చేయాలని రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లా నూతన కమిటీని వేసినట్లు స్వేరోస్ నెట్వర్క్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాతంగి మారుతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొర్ర సురేష్ కుమార్, సీనియర్ నాయకులు మెట్ల శంకర్, గోపికి కుమార్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా బెజ్జంకి మండలానికి చెందిన ఉప్పులేటి బాబు, మార్కుక్ మండలానికి చెందిన చిన్ని క్రిష్ణ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ఉపాధ్యక్షులుగా బోజు నరేష్, ఎడ్ల ప్రవీణ్, గాజుల నందం, కోశాధికారిగా సుంచు సుధాకర్, అధికార ప్రతినిధి గా కోడూరి స్వామి, సంయుక్త కార్యదర్శులుగా బండి తిరుపతి, గడ్డం ప్రేమ్ రాజ్, బుట్టి భారత్ తేజ, కార్యనిర్వాక కార్యదర్శులుగా మాంకాలి నగేష్, స్వామి, భుఖ్యహేమురాథోడ్, కార్యవర్గ సభ్యులు గా బోనగిరి బాల తిరుపతి, ఎర్రబాగు భాను లను ఎన్నుకున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో స్వేరోస్ సిద్దిపేట జిల్లా గతంలో అన్ని విభాగాలలో ముందువరుసలో ఉండేదని, ఇప్పుడు ఎన్నుకున్న కమిటీ అంచనాలకు మించి పూర్వ వైభవాన్ని జిల్లాకు అందించాలని కోరారు. నాయకులు సంజీవ్, ఉప్పులేటి శ్రీనివాస్, బెజ్జంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పప్పుగింజలతో స్వామి వివేకానంద చిత్రం



నవ తెలంగాణ-గజ్వేల్ : వినూత్న ఆలోచనతో ఎర్రపప్పు గింజలను ఉపయోగించి స్వామి వివేకానంద చిత్రాన్ని చిత్రించారు శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు. శుక్రవారం రామకోటి కార్యాలయంలో చిత్రాన్ని ఆవిష్కరించి ఘన నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ఆధ్యాత్మిక ప్రతీక స్వామి వివేకానందుడని, వివేకానందుడు ప్రపంచానికి హైందవ ధర్మాన్ని పరిచయం చేసిన మహోన్నతమైన వ్యక్తి అన్నారు. చావు బతుకులు ఎక్కడో లేవన్నారు. ధైర్యంలోనే బతుకు, భయంలోనే చావు ఉందన్నారు. గత సారి 20 వేల నాణేలతోను, సబ్బుబిళ్ల మీద చిత్రించి అభిమానాన్ని చాటుకున్నానన్నారు.

స్వామి వివేకానంద జీవితం భావితరాలకు ఆదర్శం

సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



కుల మత జాతి లింగ భేదం లేకుండా సకల జనుల శ్రేయస్సు కోరిన స్వామి వివేకానంద జీవితం భావితరాలకు ఆదర్శమని హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య అన్నారు. భారత దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానంద 161వ జయంతిని కాంగ్రెస్ నాయకులు శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, నాయకులు వెన్న రాజు, బురుగు కిష్ట స్వామి,బొంగోని శ్రీనివాస్ గౌడ్, పోలు సంపత్, ఐలేష్ యాదవ్. బూరుగు సతీష్. బత్తుల రవి. అలువోజు రవీందర్. సావుల మధు. రమేష్. గడిపే చిన్న. పున్న రంజిత్. నాగేష్. గట్టు ప్రశాంత్ పాల్గొన్నారు.

గృహలక్ష్మిని కొనసాగించాలి



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

గృహలక్ష్మి పథకాన్ని కొనసాగించాలని వివిధ గ్రామాల మహిళలు శుక్రవారం నారాయణరావుపేట మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం కొనసాగించాలని మహిళలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గృహలక్ష్మీ పథకం ప్రొసీడింగ్ కాపీలు తీసుకొని గృహ నిర్మాణాలు చేపట్టినట్లు గృహ లక్ష్మి లబ్ధిదారులు తెలిపారు. గృహలక్ష్మి పథకం బిల్లులు చెల్లించాలన్నారు. పాత ఇల్లు కూలగొట్టి అప్పులు తీసుకొచ్చి గృహ నిర్మాణాలు చేపట్టామని మహిళలు వాపోయారు. అప్పటి మంత్రి హరీశ్‌రావు సహకారంతో ప్రొసీడింగ్ కాపీలు వచ్చాయని కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకాకపోతే దిగిపోవాలని మహిళలు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన పట్ల అవగాహన లేకుండా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిపాలన చేతకాకపోతే సీఎం కుర్చుని దిగిపోవాలని కోరారు. అనంతరం తాసిహల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలతో ఆర్థికాభివృద్ధి



నవతెలంగాణ-తొగుట

కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్దిపొందేందుకు బ్యాంకు ఖాతా తీసుకోవాలని ఎంపీడీవో శ్రీధర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీవో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల కోసం బ్యాంకు ఖాతా తీసుకోవడం ఎంతో అవసరం అన్నారు.బ్యాంకుల వల్ల ఉపయోగాలు,ఖాతాను ఎలా వాడాలి,కుటుంబ బడ్జెట్, వ్యక్తి బడ్జెట్, బ్యాంక్ ఖాతా రకాల గురించి వివరించారు. ఈ-కె వైసి, నామినీ ప్రాముఖ్యత, భీమా రకాలు, పీఎం ఎసిబివై (ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన)పిఎంజెజె బివై (ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన) ఏపీవై (అటల్ పెన్షన్ యోజన) ఎస్-ఎస్వై (సుకన్య సమృద్ధి బీమా యోజన) ఉజ్వల,ఆయుష్మాన భారత్, విష్వకర్మా యొజన పలు మొదలగు భీమా రకాలు,రుణాలు,రైతులు పంట రుణాలు,ముద్రా రుణాలు,వ్యక్తిగత రుణాలు, డిజిటల్ లావాదేవీలు, రూపే ఏటిఎం కార్డ్ యుటిలిటీస్ గురించి చర్చించామన్నారు. వాటా, అంబుడ్స్మెన్ ప్రాముఖ్యత "రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా" ఆర్థిక అక్షరాస్యత శిబిరం యొక్క ప్రాముఖ్యత మొదలైన వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొండల్ రెడ్డి, ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ ఫణి సార్, వైద్య అధికారి రాధకిషన్, ఆయుష్ డాక్టర్ సుభాషిని, హెల్త్ సూపర్వైజర్ శ్యామల, ఏఈఓ రాజేష్, పంచా యితీ కార్యదర్శి శ్యామల, ఉపసర్పంచ్ బాలరాజ్, వార్డు సభ్యులు,ఏఎన్ఎం లు,అంగనివాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు,తొగుట సిఎఫ్ఎల్ కో-ఆర్డి నేటర్ బి.స్వామి.ఎ.శ్రీనివాస్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చేబర్తిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

నవతెలంగాణ-మర్కుక్

కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన గ్రామస్థాయిలోని పేద ప్రజలకు అందడం లేదని గ్రహించి కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర శుక్రవారం మండలంలోని చేబర్తి గ్రామంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ ఇంచార్జి ఎర్రవల్లి ఏపీజీవీబీ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై గ్రామీణ స్థాయిలో చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల లబ్ది చేకూరడం లేదని ప్రభుత్వం దృష్టికి రావడంతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వాటి ఉపయోగాలు, ఎవరు వీటికి అర్హులు అనే పూర్తి సమాచారాన్ని



ఎస్ఈడి స్క్రీన్ ద్వారా ఆయా శాఖల అధికారుల ద్వారా అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు వివరంగా చెప్పేందుకే కార్యక్రమాన్ని రూపొందించారు. ఇప్పటికే లబ్ధిపొందిన వారి నుంచి కొన్ని సూచనలు, సలహాలు సేకరిస్తున్నామని ఈ సంక్షేమ పథకాల గురించి ప్రజలు ఏమనుకుంటున్నారో అడిగి తెలుసుకుంటున్నారు. అర్హులైన లబ్దిదారు ఎవ్వరైనా కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను పొందలేకుండా ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి అందించేందుకు కృషి చేస్తామని ఈ అవకాశంను గ్రామీణ ప్రజలు తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం బిపాషా, అంగన్ వాడి టీచర్లు,రాణి, స్వప్న, ఆశ వర్కర్లు ధనలక్ష్మి, లత, తదితరులున్నారు.

నామమాత్రంగా వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

కేంద్ర ప్రభుత్వం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో దేశవ్యాప్తంగా చేపట్టిన వికసిత్ భారత్ సంకల్ప యాత్రను ఆదికారులు నామమాత్రంగా నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారు. శుక్రవారం చేబర్తిలో జరిగిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం సమాచారం ప్రజలు లేకపోవడంతో పట్టుమని పంది మంది కూడ హజరు కాలేకపోయారు. దీంతో కార్యక్రమానికి వచ్చిన అధికారులు తుతూమాత్రంగా నిర్వహించి, పోటోలు దిగిపై అదికారులకు పంపించడం గమనార్హం. సమాచారం ఇవ్వకుండా ఉచిత వైద్య శిబిరం ఎలా నిర్వహిస్తారని గ్రామ ప్రజలు డా.పవిత్రను నిలదీశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుంది



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

నారాయణరావుపేట మండలం కోదండరావుపల్లి గ్రామానికి చెందిన యువకులు సల్ల లోకేష్ రెడ్డి, పిండం వంశి రెడ్డి ఇటీవలె రోడ్డు ప్రమాదంలో మరణించారు. విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పూజల హరికృష్ణ వారి కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు. అధైర్య పడొద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు . వీరి వెంట రాష్ట్ర ఫిషర్మెన్ కాంగ్రెస్ సెక్రెటరీ గౌటి బాబేష్, కలీమ్ ఉద్దీన్, అంజిరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, రాజబహదూర్ రెడ్డి, ఎనగందులు యాదగిరి, నర్సింహులు, కనకయ్య, రాములు,అజ్మత్, బైరి శంకర్, వంశీ, కమలాకర్, వెంకటేష్, మధు పాల్గొన్నారు.

ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్ : ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని చిన్న గుండవెల్లి గ్రామంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే నాయకురాలు, పదవుల కన్నా ప్రజలే ముఖ్యం అని నమ్మే ఇందిరమ్మ వారసురాలు, నిరంతరం పార్టీ బలోపేతానికి పాటు పడే గొప్ప నాయకురాలు ప్రియాంక గాంధీ అన్నారు.రాబోయే తరానికి ప్రియాంక గాంధీ గారు ఆదర్శంగా నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో దొంతి రెడ్డి మహిపాల్ రెడ్డి, పద్మా రెడ్డి, కలీమ్ ఉద్దీన్, అంజిరెడ్డి, నాయిని నర్సింహారెడ్డి, రాజబహదూర్ రెడ్డి, ఎనగందులు యాదగిరి, నర్సింహులు, శివకుమార్, కనకయ్య, రాములు, అజ్మత్, బాబేష్, బైరి శంకర్, వంశీ, కమలాకర్, వెంకటేష్, మధు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ- నిజాంపేట : మండల పరిధిలోని కల్వకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ ఇల్లంతల దాకవ్వ (80) శుక్రవారం మృతి చెందారు. గత కొన్ని నెలలుగా పక్షవాతంతో బాధపడుతూ ఎలాంటి దిక్కులేని అనాధ దాకవ్వ అని గ్రామస్తులు తెలిపారు. మొన్నటి సార్వత్రిక ఎమ్మెల్యే ఎన్నికలలో 80 సంవత్సరాలు దాటిన వారికి ఇంటి వద్ద నుంచే ఎన్నికల కమిషనర్ ఓటు హక్కు కల్పించిన విషయం తెలిసిందే అందులో కల్వకుంట గ్రామంలో మొట్టమొదటిగా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వృద్ధురాలు. ఆమె మరణ వార్త తెలుసుకున్న నిజాంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారుతి, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్ రూ. 5 వేల ఆర్థిక సహాయాన్ని అందించి దహన సంస్కారాలకు తోడ్పడ్డారు. ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మోహన్ రెడ్డి, రాజు గ్రామస్తులు పాల్గొన్నారు

టీఎస్ యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-మెదక్ టౌన్ : టీఎస్ యూటీఎఫ్ డైరీ, కాలెండర్‌ను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో గురువారం ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, ఉపాధ్యక్షులు కవిత, అజయ్ కుమార్, కోశాధికారి రవీందర్ రెడ్డి, కార్యదర్శులు సుధాకర్, భీమ్లా నాయక్, పోచయ్య యేసయ్య, భూషణం, శీతల్ సింగ్, గణేష్, ప్రభాకర్, బాబు, ఫయాజుద్దీన్, షాకీర్ అలీ, మనీరామ్ పాల్గొన్నారు.

బాలవికాస సేవలు మరువలేనివి

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తల్లిదండ్రులు లేని అనాధ పిల్లలను బాలవికాస సంస్థ సేవా కార్యక్రమాలతో పాటు అండగా నిలిచి తోడు ఉండటం చాలా గొప్పతనం అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత అన్నారు. శుక్రవారం హుస్నాబాద్‌లో అనాధ పిల్లలకు సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనాధ పిల్లలను సమాజంలో ప్రతి ఒక్కరు చేరదీసి అక్కున చేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు కేడం లింగమూర్తి పాల్గొన్నారు.

ఈ-ఛలాన్ల రాయితీని సద్వినిగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఝరాసంగం

వాహనదారులకు పెండింగ్‌లో ఉన్న ఈ-ఛలాన్‌ల చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందని.. ఈ అవకాశాన్ని వాహనదారులు సద్విని యోగం చేసుకోవాలని ఎస్ఐ రాజేందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం ఛలాన్లపై రాయితీ ఉన్నదని.. ప్రతీ ఒక్కరూ ఛలాన్‌లు చెల్లించాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా, లేదా మీసేవ కేంద్రాల్లో ఈ చెల్లింపులు చేసుకోవచ్చు అన్నారు. ఈనెల 31వ తేదీ వరకు రాయితీ వర్తిస్తుందని.. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా తప్పదు



నవతెలంగాణ-పుల్కల్

వాహనదారులు మద్యం సేవించి బహనాలు నడిపినట్టు తెలిస్తే రూ.10వేల జరిమానా విధిస్తామని పుల్కల్ ఎస్సై క్రాంతి కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని.. విలువైన ప్రాణాలు పోగొట్టు కోవడమే కాకుండా కొన్ని కుటుంబాలు వీధిన పడుతున్నాయన్నారు. కాబట్టి ఇకనుంచి మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రూ.10 వేల జరిమానా ఉంటుందని.. సకాలంలో చెల్లించకపోతే వారిపై కేసులు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు.



బైక్ అదుపు తప్పి కిందపడడంతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-వట్‌పల్లి

బైకు అదుపు తప్పి కిందపడడంతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని గొర్రెకల్ గ్రామంలో గురువారం రాత్రి జరిగింది. మృతుని కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుర్తివాడ కిష్టయ్య(45) గురువారం రాత్రి మద్యం సేవించి బైక్‌పై ఇంటికి బయల్దేరాడు. ఈ క్రమంలో తన ఇంటికి సుమారు ఓ 100 గజాల దూరంలో బైక్ అదుపుతప్పడంతో కిందపడ్డాడు. తలకు బలమైన గాయాలవడంతో స్పృహ తప్పి కోమాలోకి వెళ్లాడు. వెంటనే అతడి కుటుంబ సభ్యులు సంగారెడ్డిలోని ప్రభుత్వాస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అయితే అతడి మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు సమాచారం ఇచ్చారు. దాంతో పోలీసులు గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే తన కొడుకు మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని తల్లి మల్లమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పోలీసులు తెలిపారు.



ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-హత్నూర

మండలంలోని దౌల్తాబాద్ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మీయ సమ్మేళనం, వనభోజన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు, యువతి, యువకులు చిన్నారులకు నిర్వహించిన ఆటల పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా విభాగాల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించి ప్రోత్స హించారు. మహిళలు ఉత్సాహంగా ఆటలు ఆడారు. తొలిసారిగా నిర్వ హించిన ఈ వనభోజన కార్యక్రమంలో వంటావార్పులతో కాలక్షేపం చేశారు. దౌల్తాబాద్ సర్పంచ్ వెంకటేశం, దౌల్తాబాద్ ఎంపీటీసీ వీరేశం, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు నర్సింలు, బిక్షపతి, సతీష్, నర్సింలు, నర్సిం లు, హనుమంతు సహదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంక టేశం మాట్లాడుతూ.. ముదిరాజు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని చె ప్పారు. ముదిరాజులు సంఘటితంగా హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు.

రావూస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరధిలోని మల్కాపూర్ గ్రామంలో గల రావూస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో సంక్రాంతి సంబురాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా మొదటిరోజు విద్యార్థిణులు ముగ్గులు వేశారు. రెండో రోజు పతంగులు ఎగరవేసి ఆనందంగా గడిపారు. ఈ సంబరాలకు ముఖ్యఅతిథిగా పాఠశాల సీఈఓ నితిన్ రావు వలసాని హాజరై మాట్లాడుతూ.. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా పిల్లలకు సంస్కృతిక సంప్రదాయాలు అలవాడతాయన్నారు. పండుగల విశిష్టత తెలుస్తుందన్నారు. కాగా పతంగులు ఎగరవేయడంలో సాయి సంతోష్ గెలుపొందారన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి తమ చేతుల మీద బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నిఖిల్ గంగరాజు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సుష్మ దుబే, చీఫ్ అడ్మిన్ శివ నారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నాగరాజు, ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ గజ్జల శిరీష, ఇంగ్లీష్ టీచర్ మీనాక్షి, రాధికా రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



పండుగకు ఇంటికెళ్లే వారు జాగ్రత్తలు తీసుకోండి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం



సంక్రాంతి పండుగ సందర్భంగా సొంత ఊరికి ప్రయాణమవుతున్న వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ నయీముద్దీన్ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన పోలీస్ స్టేషన్‌లో మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ సందర్భంగా.. సొంత ఊరికి ప్రయాణం అవుతున్న సమయంలో ప్రజలు బంగారు ఆభరణాలు, డబ్బును స్థానిక బ్యాంకుల్లో లేదా నమ్మకమైన బంధు వుల ఇండ్లల్లో భద్ర పర్చుకోవాలన్నారు. ఇంటికి తాళంచెవిని ఇంటి పరిసరాల్లో పెట్టకుండా.. ప్రతీ ఒక్కరూ తమ వద్దే ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. వీధుల్లో గానీ, ఇంటి పరిసరాల్లో గానీ సీసీ కెమెరాలను ఏర్పరచుకోవడం, వాహ నాల లాక్‌లను పరిశీలించడంతోపాటు ఊరికి వెళ్తున్నప్పుడు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల భద్రత నిమిత్తం పోలీస్‌శాఖ అవస రమైన అన్ని చర్యలు తీసుకుంటుదన్నారు. ఈ మేరకు ప్రతి వార్డులో, కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు రాత్రి సమయంలో పోలీస్ పెట్రోలింగ్ సిబ్బంది పెంచుతామని సిఐ తెలిపారు. ప్రజలు సైతం తమవంతు సహకారం అందజేస్తే అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడే వారి ఆటకట్టించడానికి ఆస్కారం ఎక్కువగా ఉంటుందన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎఫ్డిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నారాయణఖేడ్ ఆర్టీఓకు శుక్రవారం వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఏఐఎఫ్‌డీఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ టి.కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు మారినా విద్యారంగ సమస్యలు ఎక్కడికక్కడే ఉన్నాయ న్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్, స్కాలర్షిప్‌లను విడుదల చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మెస్, కాస్మోటిక్ బకాయిలు విడుదల చేయాలన్నారు. సంక్షేమ గురుకులాలకు సొంత భావాలను నిర్మించాలని, యూనివర్సిటీల అభివృద్ధి కొరకు యూనివర్సిటీలకు అధిక గ్రాంట్ మంజూరు చేసి ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలన్నారు. తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ ఉమ్మడి మెదక్ జిల్లా నాయకులు పవన్, అనిల్, మైపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

వరి పంట కాపాడేందుకు జాగ్రత్తలు తీసుకోవాలి



నవతెలంగాణ-జోగిపేట

వరి పంటను కాపాడేందుకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందోల్ మండల వ్యవసాయ అధికారి విజయరత్న సూచించారు. మండల పరిధిలోని అన్నాసాగర్ గ్రామంలో వరిపంట క్షేత్రాలను శుక్రవారం ఆమె పరిశీలించి రైతులకు తగు సూచనలు చేశారు. ప్రతీ సీజన్లో వరి పంట తర్వాత మళ్లీ అదే పంటను వేస్తుండడంతో.. చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉంటుందన్నారు. రైతులు ముందస్తు జాగ్రత్త తీసుకుంటే కాండం తొలుచు పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చు అన్నారు. వరి నారుమడి దశ నుంచే కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించే విధంగా.. ఎకరానికి సరిపోయే నారుమడికి ఒక కేజీ కార్బోఫిరాన్ గుళికలను వేయాలన్నారు. కాండం తొలుచు పురుగు వరి మొక్కల ఆకుల కొన భాగంలో వెనుక వైపున 300 నుంచి 400 గుడ్లను పెడుతుంది. వాటిని రైతులు సరిగ్గా గమనించకపోవడం వల్ల ప్రధాన పొలంలో నాటువేసిన పది రోజుల్లో గుడ్ల నుంచి కాండం తొలుచు లార్వాలు బయటకు వచ్చి పంటకు ఆర్థికంగా నష్టం చేస్తాయన్నారు. వాటి నివారణ కోసం నాటు వేసే ముందు.. నారు పీకిన తర్వాత ఆకుల చివరి భాగాన్ని కత్తిరించి.. కత్తిరించిన ఆకులను గుడ్ల సముదాయాలను నాశనం చేయాలన్నారు. నాటు వేసిన పది రోజుల్లోపు కాండం తొలుచు పురుగును గమనిస్తే. నివారణకు కార్టా హైడ్రోక్లోరైడ్ గుళికలను ఐదు కేజీల నుండి 8 కేజీల వరకు ఎకరాకు చల్లుకోవాలన్నారు. క్లోరంతా నీలి ప్రోల్ 0.4 గుళికలను ఎకరాకు 4 కేజీలు చొప్పున జల్లుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు అనిత, శ్రీనివాస్ లక్ష్మీకాంతులు, రైతులు గోపాల్, పాండు తదితరులు పాల్గొన్నారు.



18 ఏండ్లు నిండినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-ఝరాసంగం

సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశాలతో.. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు స్థానిక తహసీల్దార్ సంజీవరావు తెలిపారు. మండలంలోని కుప్పానగర్, ఝరాసంగం గ్రామాల్లో శుక్రవారం నిర్వహించిన గ్రామ సభలకు ఆయన హాజరై మాట్లాడారు.. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలలో ఓటరు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో ముందస్తు సంబురాలను నిర్వహించినట్టు చెప్పారు. ఈనెల 22వ తేదీ వరకు 18ఏండ్లు నిండిన యువతి, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అంతేకాకుండా ఓటరు జాబితాల్లో మార్పులు చేర్పులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు, ఓటర్ మహాశయులు సద్వినిగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, స్వప్న, నాయకులు రాజు స్వామి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ అధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

సంక్రాంతి పండుగను పురస్కరించుకుని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నారాయణఖేడ్ డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల కళాశాల హాస్టల్‌లో శుక్రవారం ముగ్గుల పోటి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కొఠారి నర్సింహులు మాట్లాడుతూ.. ఎప్పుడు ఉద్యమాలు పోరాటాలే కాకుండా.. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మరియు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించేందుకు ఆటలు, పోటీ పరీక్షలు లాంటి కార్యక్రమాలను ఎస్ఎఫ్ఐ చేపడుతోందన్నారు. సాంస్కృతిక, సేవా కార్యక్రమాలు చేయటంలో కూడా ముందంటున్నదన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మొదటి, ద్వితీయ బహుమతులను అధికారుల చేతుల మీదగా బహుమతి అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ నాయకులు రమేష్ పవన్, సంతోష్ పాల్గొన్నారు.

గాలి పటాలు ఎగురవేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

గాలి పటాల ఎగురవేసే సమయంలో విద్యుత్ వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని బొల్లారం విద్యుత్ ఏడీఈ సి.అశోక్ రావు, ఏఈ రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గాలిపటాలు ఎగురవేసే సమయంలో విద్యుత్ వైర్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్స్, వివిధ విద్యుత్ పరికరాల నుంచి పిల్లలు దూరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.